# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జన శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 267, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం -25 - జనవరి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## దిల్ రాజు ఇంట్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్న ఐటీ అధికారులు



నాలుగు రోజులుగా దిల్ రాజు నివాసంలో ఐటీ సోదాలు

దిల్ రాజు కూతురు నివాసంలో కూడా డాక్యుమెంట్ల పరిశీలన

లీగల్ ఫార్మాలిటీస్ పూర్తి చేస్తున్న ఐటీ అధికారులు

## ట్రంప్ ఆదేశాలతో 500 మందికి పైగా అరెస్ట్



అక్రమ వలసదారులపై ట్రంప్ ఉక్కుపాదం

వందల మందిని డిపోర్ట్ చేసిన అమెరికా పోలీసులు

వీరంతా నేరాలు, మాదకద్రవ్యాల రవాణా కేసుల్లో నిందితులే!

## మంత్రి ఉత్తమ్ కు తప్పిన ప్రమాదం



జాన్ పహాడ్ ఉర్సు ఉత్సవాలకు వెళుతుండగా యాక్సిడెంట్

మంత్రి కాన్వాయ్ లో ఒకదానికొకటి ఢీ కొన్న వాహనాలు

ఉత్తమ్ కు మంత్రి కోమటి రెడ్డి ఫోన్ కాల్

## ఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్రంగా భారత్..

## ప్రపంచ నలుమూలల నుంచి పోటెత్తుతున్న విదేశీ పర్యాటకులు!



వివరాలు 2లో..

ప్రయాగ్‌రాజ్ : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళకు దేశంలోనే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. దేశంలోని మతపరమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు యేటా మిలియన్ల మంది పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ప్రపంచ దేశాల నుంచి దేశంలోని ఆధ్యాత్మిక కార్యక్రమాకు తరలి వస్తున్న పర్యాటకుల్లో 21.4 శాతం పెరుగుదల కనిపిస్తుంది. ప్రముఖ వీసా ప్రాసెసింగ్ ప్లాట్‌ఫాం అట్లీస్ నివేదికల ప్రకారం.. దాదాపు 48 శాతం ఆధ్యాత్మిక ప్రయాణ వీసా అప్లికేషన్లు మహా కుంభ్ వంటి పెద్ద ఈవెంట్‌లు, తీర్థయాత్రలకు లింక్ చేసినట్లు వెల్లడించింది.

## కశ్మీర్‌లోని రాజౌరీలో అంతుచిక్కని వ్యాధి..

## మృతుల శరీరాల్లో కాడ్మియం ఆనవాళ్లు



వివరాలు 2లో..

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో అంతుచిక్కని వ్యాధి ప్రబలుతున్నది. దీంతో గత కొన్ని రోజుల నుంచి ఆ రహస్య వ్యాధి వల్ల సుమారు 17 మంది మరణించారు. బదాల్ గ్రామంలో జరుగుతున్న పరిణామాలపై కేంద్రం స్టడీ చేస్తున్నది. అయితే ఆ అజ్ఞాత శత్రువు ఆనవాళ్లను గుర్తించే పనిలో ప్రభుత్వం ఉంది. డిసెంబర్ ఏడవ తేదీ నుంచి బదాల్ గ్రామంలో మూడు కుటుంబాలకు చెందిన 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో అయిదు మంది పరిస్థితి విషమంగా ఉన్నది. బాధితులు న్యూరో సంబంధిత లక్షణాలతో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఆ పేషెంట్లలో కేంద్ర నాడీ వ్యవస్థతో పాటు మెదడు కూడా డ్యామేజ్ అవుతున్నట్లు పసికట్టారు. మిగతా..2లో

## బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ లక్ష్యంగా సాగిన

# లోకేశ్ దావోస్ పర్యటన

ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో 30 మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ ముఖాముఖి భేటీ

- డబ్ల్యూఈఎఫ్ వేదికపై ఆంధ్రప్రదేశ్ అంతరంగాన్ని ఆవిష్కరించిన యువగళం
- 30మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు
- 8 రౌండ్ టేబుల్ సమావేశాలు, 9మంది అంతర్జాతీయ నిపుణులతో చర్చలు
- విజయవంతంగా పర్యటన ముగించుకొని రాష్ట్రానికి బయలుదేరిన యువనేత



వివరాలు 2లో..

అమరావతి : బ్రాండ్ ఏపీ పునరుద్ధరణే లక్ష్యంగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదికపై యువనేత, రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ గళాన్ని వినిపించారు. దావోస్ లో విజయవంతంగా తన పర్యటన పూర్తి చేసుకుని నేడు స్వదేశానికి బయలుదేరారు. దావోస్ వేదికగా నాలుగు రోజులపాటు జరిగిన మిగతా..2లో

## ఉద్యోగులకు డీఏ - రైతు భరోసా

# అమలు ముహూర్తం ఫిక్స్..!!

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా కసరత్తు చేస్తోంది

ఏపీ కేబినెట్ భేటీ ఏపీ మంత్రివర్గ సమావేశానికి ముహూర్తం ఖరారైంది

ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటనతో పాటుగా ఏపీలో పెట్టుబడుల పైన జరిగిన చర్చల గురించి వివరించే అవకాశం ఉంది

ఫిబ్రవరి 6న సచివాలయంలో జరిగే భేటీలో పలు కీలక అంశాలు ప్రస్తావనకు

కేంద్రం 8వ పీఆర్సీ కమిషన్ పై నిర్ణయం తీసుకోవటం తో ఏపీ ప్రభుత్వం పైన ఒత్తిడి పెరుగుతోంది





అమరావతి : ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా కసరత్తు చేస్తోంది. ఫిబ్రవరి 6న ఏపీ మంత్రివర్గ సమావేశం జరగ నుంది. ఈ భేటీలో ఎన్నికల హామీలతో పాటుగా పాలనా పరంగా కొత్త నిర్ణయాలకు ఆమోద ముద్ర వేయ నున్నారు. అందులో భాగంగా ఈ సారి సమావేశంలో ఉద్యో గుల అంశాల పైన మిగతా..2లో

## ఉత్తరాంధ్రా నుంచే శ్రీకారం చుట్టనున్న జగన్



2లో

అమరావతి : వైసీపీ అధినేత జగన్ జిల్లాల టూర్ కి రంగం సిద్ధం అవుతోంది. సంక్రాంతి పండుగ ముందు ఆయన లండన్ కి బయలుదేరి వెళ్లారు. అక్కడ ఆయన తన చిన్న కుమార్తె డిగ్రీ పట్టా ప్రదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అలా కొన్ని రోజుల పాటు కుటుంబంతో ఉల్లాసంగా గడిపి ఈ నెలాఖరుకు ఏపీకి తిరిగి వస్తున్నారు. జగన్ గతంలో చెప్పినట్లుగానే ఫిబ్రవరి తొలి వారం నుంచి జిల్లాల పర్యటనలు చేపడతారని పార్టీ వర్గాలు తెలిపాయి. జగన్ ప్రతీ బుధవారం జిల్లా పర్యటనలు పెట్టుకుంటారు. శుక్రవారం వరకూ ఆయన మూడు రోజుల పాటు అక్కడే బస చేస్తారు. అలా ప్రతీ జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం కార్యకర్తలు నాయకులతో ఆయన భేటీ అవుతారు. వారి నుంచి మొత్తం విషయాలను గ్రహిస్తారు. క్షేత్ర స్థాయిలో పార్టీ ఎలా ఉంది మిగతా..2లో

## సెక్యూరిటీ లేకుండా అమరావతిలో నారా భువనేశ్వరి పర్యటన..



రాజధాని అమరావతిలో నారా భువనేశ్వరి సందర్శన ఆసక్తిని కలిగిస్తోంది. వెలగపూడి రెవెన్యూ పరిధిలో తన నివాసానికి చంద్రబాబు గతంలో కొనుగోలు చేసిన 25 వేల చదరపు గజాల స్థలాన్ని పరిశీలించేందుకు ఆమె నిన్న సాయంత్రం అమరావతి లో పర్యటించారు. త్వరలోనే అక్కడ నివాసాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని గతంలోనే ముఖ్యమంత్రి అనేక సార్లు తెలిపారు. ఆ స్థలాన్ని తన కుటుంబసభ్యులే కొనుగోలు చేశారని, ఆ నిర్మాణ బాధ్యతలను కూడా భువనేశ్వరి నే చూస్తారని పలు సందర్భాలలో సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. ఈ నేపధ్యంలో సాదాసీదాగా, ప్రత్యేక భద్రత లేకుండా వచ్చిన భువనేశ్వరి మిగతా..2లో





## మీర్‌పేటలో భార్య హత్య...

## వెబ్ సిరీస్‌లో చూసి ముక్కలుగా నరికాడు!

- మరో మహిళతో ఉండేందుకే భార్యను హత్య చేసిన గురుమూర్తి
- సంక్రాంతికి పిల్లలను తన సోదరి ఇంటికి పంపించి హత్య
- ఆరు నెలల క్రితం చూసిన వెబ్ సిరీస్‌లో ఉన్నట్లుగా ముక్కలుగా నరికేశాడు

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని మీర్‌పేటలో భార్యను హత్య చేసిన కేసులో సంచలన విషయాలు వెలుగు చూస్తున్నాయి. నిందితుడు గురుమూర్తి మరో మహిళతో కలిసి ఉండేందుకే తన భార్యను హత్య చేసినట్లుగా పోలీసుల విచారణలో వెల్లడైంది.

## ఆ పెట్టుబడుల ద్వారా 75 వేల వరకు ఉద్యోగాలు: టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



2లో

- గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదని విమర్శ
- బీఆర్ఎస్ ఆత్మపరిశీలన చేసుకోవాలన్న మహేశ్ కుమార్ గౌడ్
- ప్రజలను మభ్యపెట్టడం, ఆచరణ సాధ్యం కాని హామీలివ్వడమే బీఆర్ఎస్ పని అని మండిపాటు

# గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

- గ్రామాల్లో రోడ్లు, సదుపాయాల కల్పనకు రూ.2,773 కోట్ల మంజూరు
- ఇప్పటికే రూ.2682 కోట్లు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా 85శాతం గ్రామ సభలు పూర్తి
- 2279 పంచాయతీల్లో గ్రామసభలు



హైదరాబాద్ : గ్రామీణాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మంత్రి సీతక్క అన్నారు. గ్రామీణాభివృద్ధికి నిధులు మం జూరు చేసిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కను ,ప్రజా భవన్‌లో కలిసి పూల మొక్క అందచేసి మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ మిగతా..2లో

## ఆధ్యాత్మిక పర్యాటకానికి కేంద్రంగా భారత్..
## ప్రపంచ నలుమూలల నుంచి పోటెత్తుతున్న విదేశీ పర్యాటకులు!

మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మహా కుంభమేళా.. ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన కార్యక్రమాల్లో ఒకటి. 42 మిలియన్ల మంది యాత్రికులు కుంభ్ మేళాకు వస్తారని అంచనా. 144 ఏళ్లకు ఒకసారి జరిగే ఈ కార్యక్రమం దేశీయ, అంతర్జాతీయ సందర్శకులకు, భక్తులకు బాగా కనెక్ట్ అయ్యింది. దీంతో %ఖూ, ఖఖ% వంటి దేశాల నుంచి కూడా ఆధ్యాత్మిక పర్యాటకుల సంఖ్య కూడా ఎన్నో రెట్లు పెరిగింది. వీరిలో మంది ప్రామాణికమైన, జీవితాన్ని మార్చే అనుభవాల కోసం అన్వేషిస్తున్నారు. సహస్రాబ్ది ఆధ్యాత్మిక యాత్రికులలో 66% మంది మహిళలు ఈ మార్పుకు నాయకత్వం వహిస్తున్నారు. సాంప్రదాయ పర్యాటక కార్యకలాపాల కంటే ఆధ్యాత్మిక, అర్ధవంతమైన ఈవెంట్ల కోసం ఎక్కువ మంది యువత సెలవులను కేటాయిస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకంలో కనిపించిన ఈ కొత్త ట్రెండ్.. గ్రూప్ ట్రావెల్ పట్ల ఆసక్తిని పెంచుతోంది. సమూహ ఆధ్యాత్మిక అనుభవాల కోసం ఇన్‌బౌండ్ ప్రయాణం కోసం ఏకంగా అప్లికేషన్లు 35 శాతం పెరిగాయట. గ్రూప్ టూరిజంలో భాగంగా పర్యాటకులు పవిత్ర ప్రదేశాలను సందర్శించినప్పుడు.. అక్కడి ఆచారాలలో పాల్గొనేందుకు అసక్తి చూసుతున్నారు. ముఖ్యంగా భారత్ ఆధ్యాత్మిక పర్యాటకం గత కొన్నేళ్లుగా బాగా పుంజుకుంది. వారణాసి, రిషికేశ్ వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు ఈ జాబితాలో ముందున్నాయి. ఇక్కడకు ప్రతి యేట మిలియన్ల మంది విదేశీ పర్యాటకులు వస్తుంటారు. గంగానది పక్కన ధ్యానం చేయడానికి, సాయంత్రం హారతి చూడటానికి అమితాసక్తి కనబరుస్తున్నారు. ఆధ్యాత్మిక పర్యాటకం అభివృద్ధికి అధికారులు కూడా తీర్థయాత్రల చుట్టూ ఉన్న మౌలిక సదుపాయాలు, వసతిని అప్‌గ్రేడ్ చేశారు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుంచి ఆధ్యాత్మిక అన్వేషకులను స్వాగతించడానికి, మరిన్ని అనుభూతులను అందించడానికి భారత ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుంది. మహా కుంభ్ వంటి అరుదైన కార్యక్రమాలకు రికార్డు స్థాయిలో పర్యాటకులను ఆకర్షించడం, దాని ఆధ్యాత్మిక వారసత్వంపై పెరుగుతున్న ప్రపంచ ఆసక్తి వల్ల.. భారత్ ఆధ్యాత్మిక పర్యాటక డిస్టనేషన్‌గా మారనుంది.

## కశ్మీర్‌లోని రాజౌరీలో అంతుచిక్కని వ్యాధి..
## మృతుల శరీరాల్లో కాడ్మియం ఆనవాళ్లు

మొదటి పేజి తరువాయి

మృతులతో కాంటాక్టులోకి వచ్చిన సుమారు 300 మందిని క్వారెంటైన్ చేశారు. రాజౌరీలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో వాళ్లను క్వారెంటైన్ చేశారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. కనిపించని శత్రువుతో యుద్ధం జరుగుతున్నట్లు స్థానిక డాక్టర్లు తెలిపారు. సంక్షోభాన్ని ఎదుర్కొనే రీతిలో చర్యలు తీసుకుంటున్నట్లు రాజౌరీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ అమర్‌జీత్ సింగ్ భాటియా తెలిపారు. ప్రభావిత ప్రాంతాన్ని మాస్క్ లేకుండా విజిట్ చేశానని, తనకు ఎటువంటి అనారోగ్యం కలగలేదని డాక్టర్ భాటియా స్పష్టం చేశారు. వైరల్, బ్యాక్టీరియా, ప్రోటోజోవా, జూనాటిక్ సంక్రమణలు జరగడంలేదన్నారు. స్థానికులు ఎవరూ ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. మృతుల శరీరాల్లో కాడ్మియం ఆనవాళ్లు ఉన్నట్లు ప్రాథమిక అంచనా ద్వారా తెలుస్తోందని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. లక్నోలోని టాక్సికాలజీ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన పరీక్షల్లో.. మృతుల శరీరాల్లో కాడ్మియం ఉన్నట్లు గుర్తించామన్నారు. అయితే వారి శరీరాల్లోకి కాడ్మియం మూలకం ఎలా ఎంటరైందన్న కోణంలో విచారణ సాగుతోందన్నారు. కాడ్మియం చాలా విషపూరితమైన ఖనిజం. ఒకవేళ దాన్ని కడుపులోకి తీసుకున్నా.. లేక పీల్చినా.. దాని వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతాయి. కలుషిత గాలి, ఆహారం, నీటి వల్ల కాడ్మియం శరీరంలోకి వచ్చే ఛాన్సు ఉన్నది.

## దిల్ రాజు ఇంట్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్న ఐటీ అధికారులు

హైదరాబాద్ : సినీ పరిశ్రమకు సంబంధించి ప్రస్తుతం జరుగుతున్న అతి పెద్ద చర్చ ఏమిటంటే... ఫేక్ కలెక్షన్స్! మా సినిమాకు వందల కోట్లు వచ్చాయంటూ మేకర్స్ సోషల్ మీడియాలో ప్రకటిస్తున్నారు. ఈ కలెక్షన్స్ నిజమేనా అనేదానిపై స్పష్టత ఉండడంలేదు. ఈ క్రమంలో ఐటీ అధికారులు టాలీవుడ్ ప్రముఖులపై పడ్డారు. కలెక్షన్లు ఎంత వచ్చాయి? దానికి తగ్గట్టుగా లెక్కలు చూపించారా? అనే కోణంలో రెయిడ్స్ చేస్తున్నారు. గేమ్ ఛేంజర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాల నిర్మాత దిల్ రాజు నివాసం, కార్యాలయంలో వారు సోదాలు జరిపారు. నాలుగు రోజుల ఐటీ సోదాల్లో దిల్ రాజుకు సంబంధించిన పలు కీలక అంశాలను ఐటీ అధికారులు గుర్తించినట్టు సమాచారం. ఆయన ఇంట్లో కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఐటీ టీమ్ ప్రస్తుతం లీగల్ ఫార్మాలిటీస్ పూర్తి చేస్తున్నట్టు సమాచారం. దిల్ రాజు కూతురు హన్సితా రెడ్డి ఇంట్లో కూడా డాక్యుమెంట్లను అధికారులు వెరిఫై చేస్తున్నారు. అటు, పుష్ప-2 సినిమాకు సంబంధించి రూ. 1,800 కోట్లకు పైగా ఆదాయం వచ్చినట్టు మేకర్స్ ప్రకటించారు. కానీ దానికి తగినట్టుగా పన్నుల చెల్లింపులు జరిగనట్టు ఐటీ అధికారులు గుర్తించారు. నాలుగు రోజులుగా 18 ప్రదేశాల్లో ఐటీ అధికారులు 55 బృందాలుగా ఏర్పడి సోదాలు నిర్వహించారు.

## ట్రంప్ ఆదేశాలతో 500 మందికి పైగా అరెస్ట్

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 100కు పైగా ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లపై సంతకం చేసిన డొనాల్డ్ ట్రంప్ తన నాలుగేళ్ల పాలన ఎలా ఉండబోతోందో స్పష్టంగా వెల్లడించారు. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిపై ఉక్కుపాదం మోపుతామనేది ఆయన ఆర్డర్లలో ఒకటి. దానికి తగినట్టుగానే ట్రంప్ ఆదేశాల మేరకు అమెరికా వ్యాప్తంగా 500 మందికి పైగా అక్రమ వలసదారులను పోలీసులు అరెస్ట్ చేశారు. వందల మందిని అమెరికా నుంచి డిపోర్ట్ చేశారు. ఈ విషయాన్ని వైట్ హౌస్ మీడియా సెక్రటరీ కరోలిన్ లెవిట్ వెల్లడించారు. ట్రంప్ బాధ్యతలను స్వీకరించినప్పటి నుంచి ఇప్పటి వరకు 538 మంది అక్రమ వలసదారులను అరెస్ట్ చేశారు. వీరంతా లైంగిక నేరాలు, మాదకద్రవ్యాల రవాణా, ఉగ్రవాదం తదితర కేసుల్లో నిందితులుగా ఉన్నవారే. ప్రమాణస్వీకారం చేసిన అనంతరం ట్రంప్ ప్రసంగిస్తూ... గత నాలుగేళ్లలో (బైడెన్ ప్రభుత్వంలో) అక్రమ వలసదారులు పోటెత్తారని చెప్పారు. లక్షలాది మంది సరైన పత్రాలు లేకుండానే దేశంలోకి చొరబడ్డారని తెలిపారు. వీరంతా దేశ భద్రతకు, ప్రజల రక్షణకు ముప్పుగా మారుతున్నారని చెప్పారు. వలసదారుల కట్టడికి గట్టి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మంత్రి ఉత్తమ్ కు తప్పిన ప్రమాదం

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌరసరఫరాల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. మంత్రి ప్రయాణిస్తున్న కాన్వాయ్ లో వాహనాలు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. దీంతో ఎనిమిది కార్ల ముందుబాగాలు దెబ్బతిన్నాయి. అయితే, ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసి మరో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కు ఫోన్ చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్ నగర్ నుంచి జాన్ పహాడ్ ఉర్సు ఉత్సవాలకు బయలుదేరారు. ఈ క్రమంలో గరిడేపల్లి పోలీస్ స్టేషన్ వద్ద కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను చూసి మంత్రి.. కారు ఆపాలని సూచించడంతో డ్రైవర్ బ్రేక్ వేశాడు. మంత్రి కారు సడెన్ గా ఆగడంతో కాన్వాయ్ లో ఉన్న మిగతా కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. దీంతో కాన్వాయ్ లోని ఎనిమిది కార్లు ముందు బాగంలో స్వల్పంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంతో రోడ్డుపై ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కాన్వాయ్ లో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ తిరిగి బయలుదేరారు. పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ విషయం తెలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫోన్ చేయగా.. తనతో పాటు ఎవరికీ ఏమీ కాలేదని, అంతా బాగుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

## ఉత్తరాంధ్రా నుంచే శ్రీకారం చుట్టనున్న జగన్

మొదటి పేజి తరువాయి



అన్నదే జగన్ ఈ సందర్భంగా వాకబు చేస్తారని అంటున్నారు. ఈ పర్యటనల ముఖ్య ఉద్దేశ్యం పార్టీని పునరుత్తేజం చేయడమే అని అంటున్నారు. దాంతో జగన్ పర్యటనలు జనాల కంటే కూడా ఎక్కువగా పార్టీ జనాలకే ఉద్దేశించి సాగుతాయని అంటున్నారు. మరో వైపు చూస్తే వైసీపీ నుంచి ఎంతో మంది నేతలు ఇటీవల కాలంలో బయటకు వెళ్ళిపోతున్నారు. వారి ప్లేస్ లో కొత్త వారికి చాన్స్ ఇవ్వాలని చూస్తున్నారు. అలాగే యూత్ కి ప్రయారిటీ అని పెట్టుకున్నారు. అలాగే పార్టీలో పనిచేయని వారి విషయంలోనూ ఒకసారి చెప్పి చూసి సీరియస్ గానే రియాక్టు కావాలని అధినాయకత్వం భావిస్తోందిట. నాయకులు జనం నుంచి తయారు అవుతారని పార్టీ పట్ల జనంలో ఆదరణ ఉంటే మళ్ళీ కొత్త నాయకత్వంతో దూసుకుని పోవచ్చు అన్న ఆలోచనతోనే పార్టీ పెద్దలు ఉన్నారని అంటున్నారు. ఇదిలా ఉంటే జగన్ జిల్లాల పర్యటనలు మొత్తం 26 కొత్త జిల్లాలలో సాగుతాయని అంటున్నారు. ఇక జగన్ ఈసారి ఉత్తరాంధ్ర సెంటిమెంట్ ని ఫాలో అవుతారని అంటున్నారు. దాంతో పాటుగా పార్టీ 2024 ఎన్నికల్లో బాగా నష్టపోయింది కాబట్టి ఉత్తరాంధ్ర నుంచి రంగం సిద్ధం చేసుకుంటేనే గాడిలో పడుతుంది అని భావిస్తున్నారుట. ఉత్తరాంధ్రాలోని శ్రీకాకుళం జిల్లా నుంచి జగన్ పర్యటనలు ఉంటాయని చెబుతున్నారు. తొందరలోనే యాక్షన్ ప్లాన్ తో సహా అన్నీ ప్రకటించేందుకు వైసీపీ అధినాయకత్వం సన్నాహాలు చేస్తోంది. ఉత్తరాంధ్రాలో ఇపుడు కూటమి హవా గట్టిగానే ఉంది. దాంతో పాటు వైసీపీకి కేవలం రెండు అసెంబ్లీ సీట్లు మాత్రమే దక్కాయి. దాంతో ఫ్యాన్ పార్టీ రిపేర్లు ఇక్కడ నుంచే మొదలుపెట్టాలని అధినేత భావించారు అని అంటున్నారు. చూడాలి మరి ఉత్తరాంధ్ర జగన్ కి ఏ విధంగా హుషార్ తెప్పిస్తుందో.

# బ్రాండ్ ఏపీ పునరుద్ధరణ లక్ష్యంగా సాగిన లోకేశ్ దావోస్ పర్యటన

మొదటి పేజి తరువాయి




ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో 30 మందికి పైగా గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ ముఖాముఖి భేటీ అయ్యారు. తొలిరోజున స్విట్జర్లాండ్ పారిశ్రామికవేత్తలు, తెలుగు డయాస్పోరా సమావేశాలకు హాజరై రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఒకవైపు గ్లోబల్ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తూనే మరోవైపు 8 రౌండ్ టేబుల్ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధానాలపై తమ గళాన్ని వినిపించారు. వివిధరంగాలకు చెందిన 9 మంది అంతర్జాతీయ నిపుణులతో సమావేశమై ఏపీలో పెట్టుబడులకు గల అవకాశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక ప్రకటించిన ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు, అమలు చేస్తున్న ప్రోత్సహకాలు, పరిశ్రమలకు అనువైన పర్యావరణ వ్యవస్థ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో ఏపీ ప్రభుత్వ ప్రాధాన్యతలు, అందిస్తున్న ప్రోత్సాహకాలు పారిశ్రామికవేత్తలకు వివరించి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏపీ ఏవిధంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందో ప్రత్యక్షంగా వివరించారు.

అనుక్షణం ఏపీ బ్రాండింగ్ పైనే దృష్టి

ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలసి మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, మిట్టల్ గ్రూప్ అధినేత లక్ష్మీ మిట్టల్ వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలసి పారిశ్రామికాభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దృక్కోణాన్ని సాక్షాత్కరించారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన మంత్రి లోకేశ్ ఒక్కక్షణం కూడా వృధా చేయలేదు. ఒకవైపు సమావేశాల్లో పాల్గొంటూనే ఖాళీ దొరికినపుడల్లా సీఎన్ బీసీ-టీవీ18, బిజినెస్ టుడే, ఎకనమిక్ టైమ్స్, బ్లూమ్ బర్గ్, మనీ కంట్రోల్ వంటి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సెషన్స్ కు హాజరై ఏపీలో పెట్టుబడులకు గల అనుకూలతలను వివరిస్తూ పారిశ్రామికవేత్తలను ఆకర్షించే ప్రయత్నం చేశారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో తెస్తున్న సంస్కరణలు, ఫార్మాస్యూటికల్, హెల్త్ కేర్, లాజిస్టిక్స్ రంగాల్లో పెట్టుబడులకు గల అవకాశాలను అంతర్జాతీయ వేదికపై నుంచి వివరించారు. డబ్ల్యూఈఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో పాల్గొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంతరంగాన్ని ఆవిష్కరించారు.

ప్రతికూల వాతావరణంలోనూ అడుగు ముందుకే

మైనస్ డిగ్రీల ప్రతికూల వాతావరణంలోనూ ఒకవైపు మంచువర్షం పడుతున్నా లెక్కచేయకుండా పట్టువదలని విక్రమార్కుడిలా దావోస్ రోడ్లపై నడుచుకుంటూ సమావేశాలకు హాజరై ఇతర రాష్ట్రాల ప్రతినిధులతో శెభాష్ అనిపించుకున్నారు. గురువారం తమ పుట్టిన రోజును కూడా పట్టించుకోకుండా రాష్ట్రానికి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా ఉదయం నుంచే పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చదివిన చదువు, ప్రపంచ బ్యాంకులో పనిచేసిన అనుభవంతో డబ్ల్యూఈఎఫ్ వేదికగా వివిధ రంగాలపై నిర్వహించిన సమావేశాల్లో అలవోకగా తన మనోగతాన్ని వెల్లడించారు. ప్రపంచ పారిశ్రామికవేత్తలతో సమావేశమైన సందర్భంలోనూ మంగళగిరి చేనేతలపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. బిల్ గేట్స్, లక్ష్మీమిట్టల్ తో సీఎం చంద్రబాబుతో కలసి సమావేశమైన సందర్భంలో మంగళగిరి శాలువాలతోనే వారిని ముఖ్యమంత్రుల చేతులమీదుగా సత్కరించారు. తాము కలిసిన పారిశ్రామికవేత్తలందరినీ మంగళగిరి చేనేత శాలువాతో సన్మానించి తమ అభిమానాన్ని చాటారు. తాను ఎక్కడున్నా తమ మనసు మంగళగిరిలోనే ఉంటుందని చెప్పే మంత్రి లోకేశ్ మాటల్లోనే కాకుండా చేనేతలపై తన మమకారాన్ని చేతల్లో చూపించారు. ఇక దావోస్ వెళ్లే ముందు మంగళగిరి చేనేత శాలువాలను ప్రత్యేకంగా ఆర్డర్ చేసి సిద్ధం చేసుకొని వెళ్లారాయన. ఎటువంటి ఆడంబరాలకు తావీయకుండా డబ్ల్యూఈఎఫ్ వేదికగా ఏపీ బ్రాండ్ కోసం లోకేశ్ చేసిన కృషి కార్యరూపం దాల్చి త్వరలోనే రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది.

## ఉద్యోగులకు డీఏ - రైతు భరోసా అమలు ముహూర్తం ఫిక్స్..!!

మొదటి పేజి తరువాయి

చర్చ చేసి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కేంద్రం 8వ పీఆర్సీ కమిషన్ పై నిర్ణయం తీసుకోవటం తో ఏపీ ప్రభుత్వం పైన ఒత్తిడి పెరుగుతోంది. ఇక, ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటన తో పాటుగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల పైన చర్చించనున్నారు. ఏపీ కేబినెట్ భేటీ ఏపీ మంత్రివర్గ సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 6న సచివాలయంలో జరిగే భేటీలో పలు కీలక అంశాలు ప్రస్తావనకు రానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు దావోస్ పర్యటనతో పాటుగా ఏపీలో పెట్టుబడుల పైన జరిగిన చర్చల గురించి వివరించే అవకాశం ఉంది. అదే విధం గా పారిశ్రామిక ప్రోత్సాహకాలు, అమరావతి నిర్మాణం, పోలవరం డయా ఫ్రమ్‌వాల్ నిర్మాణం పైనా చర్చించనున్నారు. ఫిబ్రవరి 1న కేంద్ర ప్రవేశ పెట్టే బడ్జెట్ పైన చర్చించి.. రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ పైనా నిర్ణయం తీసుకోన్నారు. ఉద్యోగులకు డీఏ ఇక, ఏపీలో వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ఈ అంశం పన చర్చించి కేబినెట్ ఆమోద ముద్ర వేయనుంది. ఈ సారి సమావేశంలో ఉద్యోగుల అంశాల పైన కేబినెట్ ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఉద్యోగుల కు దాదాపు రూ 26 వేల కోట్ల మేర వివిధ చెల్లింపులు బకాయి ఉన్నాయి. అందులో కొంత మేర చెల్లించేందుకు ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. పెండింగ్ డీఏల పైన ఈ సమావేశంలో చర్చించటంతో పాటుగా ఒక విడత చెల్లింపుకు ఆమోదించే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే విధంగా పీఆర్సీ ఏర్పాటు పైన చర్చ ఉంటుందని భావిస్తున్నారు. అన్నదాత సుఖీభవ నిధులు అదే విధంగా కూటమి అధికారంలోకి వస్తే రైతు భరోసా నిధులు రూ 20 వేలకు పెంచుతామని ఇచ్చిన హామీ అమలు ముహూర్తం ఖరారు చేయనున్నారు. తాజాగా ఈ పథకం కింద ఎంత మంది రైతులకు నిధులు జమ చేయాల్సి ఉంటుందనే లెక్కలు తేల్చింది. కాగా, కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ తో కలిపి ఈ పథకం నిధులు జమ చేయాలని భావిస్తోంది. వచ్చే నెలలో అమలు చేసేందుకు సన్నాహాలు ఖాతాల్లో నిధుల జమ తాము అధికారంలోకి వస్తే ప్రతీ రైతుకు ఏటా రూ 20 వేలు చొప్పున ఆర్దిక సాయం చేస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. గతంలో రతు భరోసా పేరుతో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకానికి 'అన్నదాతా సుఖీభవ' గా పేరు మార్చారు. ఫిబ్రవరిలోనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేసేలా ముహూర్తం ఫిక్స్ చేసే ఛాన్స్ కనిపిస్తోంది. అమ్మఒడి వచ్చే ఆర్దిక సంవత్సరంలో అమలు చేయనున్నారు. దీంతో, ఈ కేబినెట్ భేటీలో తీసుకునే నిర్ణయాల పైన ఆసక్తి నెలకొంది.

## సెక్యూరిటీ లేకుండా అమరావతిలో నారా భువనేశ్వరి పర్యటన..

మొదటి పేజి తరువాయి

సర్వేయర్లతో కలిసి స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. నిన్నసాయంత్రం 5.30 గంటల సమయంలో ఈ6 రోడ్డుకు సమీపంలో ఉన్న ఆ స్థలానికి చేరుకున్న ఆమె దాదాపు 20 నిమిషాల పాటు పరిశీలన చేశారు. సర్వేయర్లు ఆ స్థలానికి సంబంధించిన ప్లాట్ మ్యాప్, సరిహద్దులను వివరించగా, భువనేశ్వరి ఆ స్థలాన్ని ఆసక్తిగా గమనించారు. ప్లాట్ చుట్టూ ఉన్న జెండాలను చూపుతూ, భవిష్యత్తులో చేపట్టవలసిన పనుల గురించి చర్చించారు.

స్థానిక రైతులతో ముచ్చట

ఈ సందర్శన సమయంలో అటుగా వెళ్తున్న వెలగపూడి రైతులు భువనేశ్వరితో ముచ్చటించారు. తమ గ్రామంలో తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీ నిర్మాణం జరిగి పాలన ఇక్కడి నుంచే ప్రారంభమైనప్పుడు ఎంతో గర్వంగా అనిపించిందని, ఇప్పుడు చంద్రబాబు తన నివాసానికి తమ పరిధిలో స్థలం కొనుగోలు చేయడం మరింత ఆనందాన్ని కలిగించిందని వారు తెలిపారు. అలాగే, ఈ ప్రాంతంలో త్వరలోనే నిర్మాణాలు ప్రారంభం అవుతాయని తెలుసుకోవడం తమకు భవిష్యత్తులో మరింత అభివృద్ధి తేవొచ్చనే నమ్మకాన్ని కలిగించిందన్నారు.

అందరి సహకారం అవసరమన్న సీఎం సతీమణి

ఈ సందర్భంగా భువనేశ్వరి, రైతుల మాటలు శ్రద్ధగా వినుతూ, వారి అభిప్రాయాలను పంచుకున్నారు. నాటి పాత రోజులను గుర్తు చేసుకుంటూ రాజధాని అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్శన రైతులకు, స్థానికులకు కొత్త ఉత్సాహాన్ని కలిగించి, అమరావతి రాజధాని అభివృద్ధిలో మరింత విశ్వాసాన్ని పెంచింది.

## ఆ పెట్టుబడుల ద్వారా 75 వేల వరకు ఉద్యోగాలు : టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




హైదరాబాద్ : దావోస్ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 50 వేల నుంచి 75 వేల ఉద్యోగాలు లభించే అవకాశముందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ గత పదేళ్లలో రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ పెద్దగా తెచ్చిన పెట్టుబడులు లేవన్నారు. అభివృద్ధి, పెట్టుబడులపై బీఆర్ఎస్ ఓసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. దావోస్‌లో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లడం వల్ల పెట్టుబడులపై నమ్మకం కుదిరిందన్నారు. తెలంగాణ పెవిలియన్ రద్దీగా మారిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వచ్చాయన్నారు. తమని విమర్శించే ప్రతిపక్షాలు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ప్రజలను మభ్యపెట్టడం, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడమే బీఆర్ఎస్ పని అని విమర్శించారు. గత ప్రభుత్వ పాలన కారణంగా నెలకు ఆరున్నర వేల కోట్ల రూపాయల వడ్డీని కడుతున్నట్లు చెప్పారు. మంచి జరుగుతుంటే ప్రశంసించడం నేర్చుకోవాలని ప్రతిపక్షానికి హితవు పలికారు.ం

## మీర్‌పేటలో భార్య హత్య... వెబ్ సిరీస్‌లో చూసి ముక్కలుగా నరికాడు!

మొదటి పేజి తరువాయి




ఓ వెబ్ సిరీస్ ప్రేరణతో తన భార్యను కిరాతకంగా హత్య చేసినట్లుగా తెలుస్తోంది. భార్యను హత్య చేసి, ముక్కలుగా నరికి, శరీర భాగాలను బకెట్ నీళ్లలో వేసి హీటర్‌తో ఉడికించి మాంసాన్ని ముద్దగా చేసి చెరువులో వేశాడు. నిందితుడి ఫోన్‌ను పరిశీలించగా మరో మహిళతో ఉన్న ఫొటోలు లభ్యమయ్యాయి. ఈ దారుణ హత్య తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపింది. గురుమూర్తి ఏపీలోని ప్రకాశం జిల్లా రాచర్ల మండలం జేపీ చెరువు గ్రామానికి చెందినవాడు. 13 ఏళ్ల క్రితం అతనికి వెంకటమాధవితో వివాహమైంది. గురుమూర్తి ఆర్మీలో జవాన్‌గా పని చేసి నాయక్ సుబేదార్‌గా పదవీ విరమణ పొందాడు. ప్రస్తుతం కంచన్‌భాగ్ డీఆర్డీవోలో కాంట్రాక్ట్ భద్రతా సిబ్బందిగా పని చేస్తున్నాడు. కొన్నాళ్లుగా అతను మరో మహిళతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. విషయం భార్యకు తెలియడంతో ఇంట్లో గొడవలు జరిగాయి. దీంతో గురుమూర్తి భార్యను అడ్డు తొలగించుకోవాలనుకున్నాడు. సంక్రాంతి సందర్భంగా తన ఇద్దరు పిల్లలను హైదరాబాద్‌లోనే ఉండే తన సోదరి ఇంటికి పంపించాడు. ఈ నెల 15న భార్యాభర్తలకు మరోసారి గొడవ జరిగింది. భార్య తలను గోడకేసి కొట్టాడు. ఆమె చనిపోయిందని నిర్ధారించుకున్నాక ఆరు నెలల క్రితం ఓటీటీలో చూసిన ఓ వెబ్ సిరీస్‌లో ఉన్నట్లుగా మృతదేహాన్ని బాత్రూంలోకి తీసుకువెళ్లి ముక్కలుగా నరికాడు. వెంకటమాధవి హత్య బాలాపూర్ మండలంలోని జిల్లెలగూడలో తీవ్ర అలజడి రేపింది. న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలోని ఓ అపార్టుమెంట్‌లో గురుమూర్తి దంపతులు ఉంటున్నారు. గురుమూర్తి తన భార్యను హత్య చేసినట్లు తెలియగానే, అపార్ట్ మెంట్ లో ఉండే వారంతా ఖాళీ చేసి వెళ్లిపోయారు.

## గ్రామీణాభివృద్ధికి పెద్దపీట

మొదటి పేజి తరువాయి



గ్రామీణాభివృద్ధికి మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని సీతక్క అన్నారు. ఎన్నడూ లేని విధంగా నిధులు మంజూరు చేసిన పనులు చేయిస్తున్నామని వెల్లడించారు. మొదటి విడతలో రూ. 2682 కోట్లు కే టాయించినట్లు తెలిపారు. తాజాగా మరో రూ. 2773 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఇవే కాకుండా ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రూ.197 కోట్లు మంజూరు చేసిన ట్లు స్పష్టం చేశారు. గతంలో పీఎంజీఎస్ కోసం రూ. 110 కోట్లు విడుదల చేసినట్లు వివరించారు. పల్లెల్లో రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతుల కల్పన కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. రాబోయే కాలంలో మరిన్ని నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే క్షేత్ర స్థాయి పంచాయతీ రాజ్ రూరల్ ఇంజనీరింగ్ అధికారులకు వాహన సదుపాయం తెలంగాణ ప్రభుత్వం కల్పించిందన్నారు. పనుల పర్యవేక్షణ కోసం ఈఈలు, డిప్యూటీ ఈఈలు, ఎస్ఈ లకు వెహికిల్స్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 237 మంది ఇంజనీరింగ్ అధికారులకు రూ. 5 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఒక్కో వాహన అద్దె చెల్లింపు కోసం నెలకు రూ.33 వేలు విడుదల చేసినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వంలో అధికారులకు వెహికిల్స్ అలవెన్స్ లేదని, మారు మూల ప్రాంతాల్లో జరిగే పనుల పర్యవేక్షణకు వెళ్లేందుకు ఇంజనీర్లు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. వాళ్ల ఇబ్బందులను గుర్తించిన ప్రభుత్వం, వాహన సదుపాయం కల్పించిందన్నారు. ఈ సందర్భంగా వాహన సదుపాయం కల్పించిన ప్రభుత్వానికి రుణ పడి ఉంటామని పంచాయతీ రాజ్ విభాగ ఈఎన్సీ కనకరత్నం ప్రకటించారు. గతంలో వాహన అలవెన్స్ లేకపోవడంతో ఇంజనీర్లు అవస్థలు పడ్డారని కనకరత్నం తెలిపారు. వాహన కష్టాలు తీర్చిన ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు కనకరత్నం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

85 శాతం గ్రామ సభలు పూర్తి :

రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 13,861 గ్రామాలు, వార్డుల్లో గ్రామ సభలు (85.96 శాతం) పూర్తయ్యాయని ప్రభుత్వం ప్రకటించింది. గ్రామ సభలు ప్రారంభమైన మూడోరోజైన గురువారం 3,986 గ్రామ సభలు విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ గ్రామ, వార్డు సభలకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాలకు సంబంధించి తమ దరఖాస్తులు అందచేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నేడు గ్రామ సభలు 3130, వార్డు సభలు 856 నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభలలో పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు,అధికారులు పాల్గొన్నారున్నా. గురువారం 3,197 గ్రామపంచాయతీల్లో గ్రామసభలు జరగగా ఇప్పటివరకు 10,495 గ్రామపంచాయతీల్లో గ్రామసభలు ముగిశాయి. పదేళ్ల తర్వాత గ్రామసభలు నిర్వహిస్తుండటంతో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొంది. పలకరింపులు, ఆప్యాయతల కలబోతగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేయాలన్న తలంపుతో ప్రభుత్వం ఉంది. అందరూ దరఖాస్తులు చేసుకునే వెసులుబాటు ఉండటంతో గ్రామస్తుల్లో ఆత్రుత తగ్గింది. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా గ్రామసభలు కొనసాగుతున్నాయి. దాపరికాలు లేకుండా పూర్తి పారదర్శకంగా గ్రామసభల వేదికగానే అర్హులను గుర్తిస్తుండటంతో పల్లెలు ప్రశాంతంగా ఉన్నాయి. శుక్రవారం 2,279 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు జరిగాయి.

## భద్రాచలం నూతన ఏఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు




ఎటపాక (జనం రిపోర్టర్ ): జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి. భద్రాచలం నూతన ఎస్పీగా విచ్చేసిన విక్రాంత్ కుమార్ సింగ్ ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులైన, జీవి రామిరెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజి కలిసి పుష్పగుచ్చం ఇచ్చి, సాలువతో ఘనంగా సత్కరించి ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ద్వారా నిర్వహించినటువంటి కాంపిటీషన్స్ గురించి మాట్లాడుకోవడం జరిగింది, మరియు ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ గురించి జామాయిల్ తోటలో నర్సరీలో దినసరి కూలీగా పనిచేస్తూ ఇప్పుడు ఇంటర్నేషనల్ స్థాయిలో రెండు బంగారు పతకాలు సాధించిన విషయాల గురించి ఏ ఎస్ పి కి తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ అసోసియేషన్ సభ్యులను మరియు జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని అభినందించడంతోపాటు క్రీడా పరమైనటువంటి ఏ అవసరం ఉన్నా తనను సంప్రదించవచ్చునని ఈ సందర్భంగా ఏఎస్పీ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జీవి రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ జిల్లా కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి ( నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టర్ ) పాల్గొనడం జరిగింది.

## దండమూడి లో జాతీయ బాలిక దినోత్సవం.





పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా పొన్నూరు మండలం దండమూడి గ్రామం ఎంపియుపి పాఠశాలలో శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ నయం భాషా పాల్గొని మాట్లాడుతూ ప్రతి బాలికకు విద్యా, సాధికారత, ఆశయ సాధన ,సమానత్వ సాధన సాధించేందుకు ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని పేర్కొన్నారు. బాలికలు చదువుకుంటే దేశ పురోగతితో పాటు కుటుంబ వ్యవస్థ అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని ఆయన సూచించారు. జాతీయ బాలికల విద్య ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం సామూహికంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడి కార్యకర్త పిడి విజయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం




పొన్నూరు (జనం రిపోర్టర్ ):గుంటూరు జిల్లా, పొన్నూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈనెల 25న సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర రావు శుక్రవారం మీడియాకు తెలిపారు. ఎంపీపీ భవనం పద్మలీల అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తో పాటు మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. మండల అభివృద్ధికి ప్రణాళికలు చర్చించనున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర రావు తెలిపారు.

## దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ఆడియో పుస్తక ఆవిష్కరణ



పొదిలి(జనం రిపోర్టర్ ):దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ఈ పుస్తకం ఆవిష్కరణ మనం చూస్తూనే ఉన్నాం అంతేకాకుండా అందులోని ముఖ్య అంశాలను మరియు ఈ పుస్తక ప్రాముఖ్యతను, మనం వింటూనే ఉన్నాం అంతేకానీ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ఆడియో పుస్తకం ఎక్కడ పెద్దగా కనబడదు కనుక నవ్యాంధ్ర దివ్యాంగుల సేవా సమితి ఫౌండర్ దివ్యాంగులకు సంబంధించి దివ్యాంగుల హక్కుల చట్టం 2016 చదువు రాని వాళ్లకు మరియు చదవడం కంటే వింటేనే ఎక్కువ గుర్తుంటుంది అని 2016 హక్కుల చట్టం పుస్తక ఆవిష్కరణ ఈరోజు ప్రకాశం జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ అర్చన గారి చేతుల మీదుగా ఈరోజు పుస్తకావిష్కరణ చేయడం జరిగింది దీని సందర్భంగా అర్చన గారు మాట్లాడుతూ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ఆడియో పుస్తకం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని నిజంగా దివ్యాంగులందరికీ హక్కుల చట్టం లోని ప్రతి అంశం తెలియాల్సి ఉందని అప్పుడే హక్కుల సాధనకై కృషి చేయడానికి పాటుపడతారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహారావు, ఆంజనేయులు, బ్రహ్మ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు

# వికారాబాద్ పట్టణంలో 80 కోట్ల రూపాయల నిధులతో భూమి పూజ, శంకుస్థాపన చేసి వివరాలు వెల్లడించిన తెలంగాణ స్పీకర్ గడ్డంప్రసాద్ కుమార్..!!




వికారాబాద్ జిల్లా ప్రతినిధి :(జనం రిపోర్టర్ ): టి యు ఎఫ్ ఐ సి డి పథకం ద్వారా మంజూరైన 66 కోట్ల 22 లక్షల పనుల వివరాలు 4 కోట్ల రూపాయలతో శివారెడ్డి పేట లోని శివసాగర్ అభివృద్ధి మరియు ఎన్నంపల్లి జంక్షన్, యన్ టి ఆర్ జంక్షన్, బిజేఆర్ జంక్షన్ మరియి రైల్వే స్టేషన్ ప్రాంతంలోని అంబేదర్క్ జంక్షన్ల అభివృద్ధి. 6 కోట్ల 50 లక్షలతో గంగారాం ఈద్గా నుండి బూర్గంపల్లి హనుమాన్ టెంపుల్ వరకు, వెంకటాపూర్ కాలనీ లో మహావీర్ కమాన్ నుండి మహావీర్ హాస్పిటల్ వరకు బిటీ రోడ్డు నిర్మాణం మరియు అస్సామ్ బేకరి నుండి మైదం శ్రీనివాస్ ఇంటి వరకు మరియు అయ్యప్ప కమాన్ నుండి డైట్ కాలేజి వరకు సిసి రోడ్ల నిర్మాణం.2 కోట్ల 50 లక్షలతో గాంధీ పార్కు సమీపంలోని ఐడిఎస్ఎంటి భవనం బ్యాలన్స్ పనులు పూర్తి చేయడం మరియు ధన్నారం స్మశానవాటిక అభివృద్ధి. 8 కోట్లతో వార్డు నెంబర్ 1, 12, 13, 14, 22, 23 లలోని కొత్తగడి, కొంపల్లి, ఆలంపల్లి, మరియు వెంకటేశ్వర కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణం.6 కోట్లతో వార్డు నెంబర్ 2, 3, 4, 5, 15 లలోని ధన్నారం, ఎన్నెపల్లి, శివారెడ్డిపేట, కోత్రేపల్లి మరియు కమలా నగర్ లలో సిసి



రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం.8 కోట్లతో వార్డు నెంబర్ 6,7,8,9 లలోని వెంకటాపూర్ తాండా, గుడుపల్లి, మద్గుల్ చిట్టంపల్లి, బుర్గుపల్లి మరియు సాయిబాబా కాలనీలలో మేజర్ సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం.9 కోట్లతో వార్డు నెంబర్ 10,11, 18,19,20,21 లలోని అనంతగారిపల్లి, గిర్గేట్ పల్లి, రామయ్యగూడ, రిక్షా కాలనీ, రాజీవ్ గ్రుహకల్ప మరియు రామయ్య గూడ ఎం ఐ జి కాలనీ లలో మేజర్ సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మాణం.5 కోట్లతో వార్డు నెంబర్ 16,17,27,28 లలోని గంగారాం, మధు కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ, గాంధీ కాలనీ మరియు పాత గంజ్ లలో మేజర్ సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం. 4 కోట్ల 75 లక్షలతో వార్డు నెంబర్ 24,25,26, 29 లలోని శివాజీ నగర్, అఫ్జర్ గంజ్ బాగ్, సుభాష్ నగర్, కొత్త గంజ్, మల్లిఖార్జున నగర్, ఇస్కాన్ బాగ్, కన్యాలాల్ బాగ్ లలో మేజర్ సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం.6 కోట్ల 25 లక్షలతో వార్డు నెంబర్ 30,31,32,33,34 లలోని ఇంద్రా నగర్, గరీబ్ నగర్, వినాయక హిల్స్, శివరాం నగర్, బి టి ఎస్ కాలనీ, సింగారపు రాచయ్య కాలనీ, వెంకటేశ్వర కాలనీ, ఎం ఐ జి కాలనీ లలో మేజర్ సిసీ రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణం.ఇందులో రూ. 6.22 కోట్లతో స్థానికంగా కాలనీలలో చేపడుతున్న పనుల వివరాలు. 50 లక్షల రూపాయలతో దన్నారం స్మశాన వాటికలో వసతుల కల్పన . 40 లక్షల రూపాయలతో కన్యాలాల్ బాగ్ లో పిపి వెంకటయ్య ఇంటి నుండి రామయ్య గూడ మేయిన్ రోడ్ వరకు సిసి రోడ్డు, మరియు బి జె ఆర్ మరియు ఎన్టీఆర్ జంక్షన్ల అభివృద్ధి.25 లక్షల 71 వేలతో ఆలంపల్లి మేయిన్ రోడ్డు నుండి బాలాజీ స్వీట్ హౌజ్, దర్శన్ గౌడ్ ఇల్లు, భవాని కాలని బసంత్ ఫంక్షన్ హాల్ ప్రాంతంలో నూతనంగా సిసి రోడ్డు నిర్మాణం. 46 లక్షలతో కమలా నగర్ లో వెంకటేశ్వర స్వామి దేవాలయం ఎదురుగా మరియు రాజీవ్ నగర్ లో ఆదర్శ్ హౌజ్ నుండి ఖాజా హౌజ్ వరకు సిసి రోడ్డు నిర్మాణం.42 లక్షలతో పదవ వార్డులోని అనంతగిరిపల్లి లో మదరసా మదు కాలనీ, కొత్తగడి, కొంపల్లి లలో సిసి రోడ్లు మరియు సైడ్ డ్రైన్ పైప్ వర్క్స్ నిర్మాణం.75 లక్షలతో పాత కూరగాయల మార్కెట్ లో పాత షెడ్లు రిపేర్లు, కొత్త షెడ్లు మరియు ఫ్లోరింగ్ నిర్మాణం. 70 లక్షలతో మహావీర్ హాస్పిటల్ రోడ్డులో సిసి రోడ్డు నిర్మాణం.52 లక్షలతో అస్సామ్ బేకరీ నుండి డైట్ రోడ్డు వరకు నూతనంగా సిసి రోడ్డు నిర్మాణం.కోటి రూపాయలతో 25వ వార్డులోని కొత్త గంజ్, బిటియస్ కాలనీ, సుభాష్ నగర్ నాలా ప్రాంతంలో సిసి రోడ్లు మరియు డ్రైనేజీల నిర్మాణం.53 లక్షల 50 వేలతో ఎం ఐ జి కాలనీ, చంద్రబాన్ కాలనీ, శివాజీ నగర్ కాలనీ లలో సిసి రోడ్లు నిర్మాణం.68 లక్షలతో హైదరాబాద్ రోడ్డు నుండి వీరబ్రహ్మంగారి గుడి వరకు మరియు బస్టాండ్ మెయిన్ రోడ్డు నుండి బీరమయ్య ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం.ఈ విదంగా ఒక్క టి యు ఎఫ్ ఐ డి సి ద్వారానే వికారాబాద్ మున్సిపాలిటి పరిధిలో అభివృద్ధి పనులకు 66 కోట్ల 22 లక్షల 21 వేల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. వీటితో పాటుగా అమృత్- 2 పథకం కింద మంజూరైన 12 కోట్ల రూపాయల నిధులతో వికారాబాద్ పట్టణంలో మంచి నీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరచడం, పాత లైన్ల రిపేర్ తో పాటుగా పట్టణ జనాభాకు నీళ్లకు ఇబ్బందులు లేకుండా నూతన పైప్ లైన్ల నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుంది.పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి 1 కోటి 43 లక్షలతో నూతనంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణం జరుగుతుంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో. జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, జెయింట్ కలెక్టర్ లింగ నాయక్, అడిషనల్కలెక్టర్ సుధీర్, జిల్లా ఎస్పీ కె నారాయణ రెడ్డి,వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుర్లపల్లి మంజుల రమేష్ జిల్లా వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్షీర విప్లవ సారధి ధూళిపాళ్ల 31 వ వర్ధంతి.









పొన్నూరు (జనం రిపోర్టర్ ):పాడి రైతులఆరాధ్యుడు, క్షీరవిప్లవుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ రెవెన్యూ శాఖ మాత్యులు, సంగం డెయిరి మాజీ చైర్మన్ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి 31వ వర్ధంతి శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పొన్నూరు పట్టణంలోని మార్కెట్ సెంటర్ వద్ద గల స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి విగ్రహానికి పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు సంఘం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో క్షీర విప్లవానికి నాంది పలికిన ధూళిపాళ్ల రైతుల పాలిట దైవమని పేర్కొన్నారు. రైతు చేసే ప్రధానంగా భావించిన ధూళిపాళ్ల వీరయ్య చౌదరి సంఘం డైరీ అభివృద్ధిలో తన మార్కును వేసుకొని పలువురికి ఆదర్శంగా నిలిచాడని అన్నారు. రెవిన్యూ శాఖ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి తన వంతు కృషి చేశాడని తెలిపారు. 31 వ వర్ధంతిని పురస్కరించుకొని సంగం డెయిరీ పాలక సభ్యులు రూ .7 లక్షలు విరాళం ధూళిపాళ్ల మెమోరియల్ ట్రస్ట్ కు అందించటం హర్షనీయమని ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ అన్నారు. ధూళిపాళ్ల మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు ఇప్పటికే చేస్తున్నామని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో ఒక పండుగ వాతావరణంలో ధూళిపాళ్ల వీరయ్య చౌదరి వర్ధంతి ఘనంగా జరిగింది. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లతోపాటు తెదేపా శ్రేణులు, కూటమి శ్రేణులు ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రణవ్‌ను అభినందించిన మంత్రి అనగాని సత్య ప్రసాద్




రేపల్లె (జనం రిపోర్టర్ ):రేపల్లె కు చెందిన కొత్తమాసు మోహన్ కళ్యాణ్, మధులత గార్ల కుమారుడుప్రణవ్ ఆదిత్య రెండేళ్లు లోపు వయసు లో నేఅసాధారణమైన ప్రతిభ పాటవాలను ప్రదర్శించాడు.అతను భారత రాష్ట్రాలు మరియు వాటి రాజధానుల పేర్లను గుర్తించి, ఉచ్చరించగలడు, వాటిని మ్యాప్‌లో ఖచ్చితంగా ఎలా ఉంచగలడు. అదనంగా, కేవలం 1 నిమిషం 30 సెకన్లలో 40 విభిన్న దేశాల జెండాలను కూడా గుర్తించగలడు.అతను శుక్లాం బరధరం, భగవత్ గీత మరియు హనుమాన్ చాలీసా వంటి శ్లోకాలు మరియు భక్తి పాటలను పాడగలడు. అంతే కాక చిన్న చిన్న కథలను చెప్పటం, 1 నుండి 25 వరకు లెక్కించడం, సంబంధిత పదాలతో వర్ణమాలలను గుర్తించడం, అలాగే జంతువులు, వాటి శబ్దాలు, శరీర భాగాలు, వాహనాలు, వారంలోని రోజులు, నెలలు వంటివి కూడా చాలా చెప్పగలడు. ఎల్ఐసి ఎస్బిఐ ఆర్బిఐ ,వంటి కొన్ని సంక్షిప్తాలను కూడా చెప్పగలడు.ఇంత చిన్న వయస్సులో అతని అభిజ్ఞా నైపుణ్యాలు మరియు జ్ఞాపకశక్తి యొక్క ఈ అసాధారణ ప్రతిభను అక్టోబర్ 11, 2024న అధికారికంగా ఐ సి డబ్ల్యూ ఆర్ రికార్డును సాధించారుధృవీకరించి, అతనిని రికార్డ్-హోల్డర్‌గా నిలిపి - మెడల్, సర్టిఫికెట్, బ్యాడ్జితో సత్కరించింది.ఈ సందర్భంగా రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ని కలిసిన ప్రణవ్ ను మంత్రి అనగాని సత్యప్రసాద్ అభినందిచారు వీరితోపాటు నిజాంపట్నం జడ్పిటిసి సభ్యులు ఎం సుబ్బయ్య అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు పంతాన్ని మురళీధర్ రావు పంతాన్ని సాయికుమార్ తదితరులు చిన్నారిని అభినందించారు.

## స్వర్గీయ ధూళిపాళ్ల వీరయ్య చౌదరి 31 వర్ధంతి సందర్భంగా మరియు శ్రీ పరిటాల రవీంద్ర గార్ల 20వ వర్ధంతి సందర్భంగా



పెదకాకాని (జనం రిపోర్టర్ ):పాడి రైతుల ఆరాధ్యుడు క్షీరవ విప్లవడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ రెవెన్యూ శాఖ మాత్యులు మరియు సంఘం డైరీ మాజీ చైర్మన్ స్వర్గీయ ధూళిపాల వీరయ్య చౌదరి గారి 31 వ వర్ధంతి మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ కార్మిక శాఖ మాత్యులు శ్రీ పరిటాల రవీంద్ర గారి 20వ వర్ధంతి సందర్భంగా పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుల



ఆధ్వర్యంలో పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీ ధూళిపాల వేరే చౌదరి గారి మరియు పరిటాల రవీంద్ర గారిని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండలం గ్రామం నాయకులు ప్రజాప్రతినిధులు పార్టీ అభిమాన అనుబంధ కమిటీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాడి రైతులు తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు

## అర్జీలతో వచ్చిన ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన మంత్రి



రేపల్లె (జనం రిపోర్టర్ ):రేపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంకు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో రాష్ట్ర రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ మంత్రి అన్నగారి సత్యప్రసాదను కలిసి అర్జీలు ఇవ్వడం జరిగింది . శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజల వద్ద అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకుని వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టా స్టని సంబంధిత అధికారులకు తెలియజేసిన రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ శాఖ మాత్యులు అనగాని సత్యప్రసాద్ . ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు ఎన్ సుబ్బయ్య కాపు కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ రాష్ట్ర టిడిపి కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు పంథని మురలీధర్ రావు పాల్గొన్నారు

## మద్యం పాలసీలో గీత కులాల రిజర్వేషన్లలతో గందరగోళం



పెదకాకాని (జనం రిపోర్టర్ ):పెదకాకాని: గౌరవనీయులైన గుంటూరు జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ గారికి......గుంటూరు జిల్లా వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన మద్యం పాలసీలో గీత కులాల రిజర్వేషన్లలో గుంటూరు జిల్లా వ్యాప్తంగా -9, అని ప్రకటించారు -4) లో గౌడ సర్టిఫికేట్ వాడుక భాషలో పలికే పదాలను బట్టి లేదా సర్టిఫికెట్లో పదాలు మారి ఉండొచ్చు కానీ మేమంతా ఒకటే కులం పేరుతో ఉన్నటువంటి వారం, ఇప్పుడు ప్రకటించిన మద్యం షాపుల రిజర్వేషన్లలో కుల ప్రవీణ పత్రంలో అక్షరం మార్పు వలన ఆ మార్పు రిజర్వేషన్ విభజించడం వలన అన్యాయం జరుగుతుంది. అనే రెండు పేర్లకు రిజర్వేషన్ వర్తించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని లేదా, సర్టిఫికెట్ లో సవరణకు రెవెన్యూ డివిజన్లోని ఎమ్మార్వో కు ఆదేశాలు ఇచ్చి గౌడ అండ్ గౌడ్ ఎవరికి ఏది కావాలంటే అది ఇచ్చే విధంగా చూడాలని లేకపోతే తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రభుత్వం యొక్క మంచి ఆలోచనను కొంతమంది స్వార్థపరులు ధోరణినియోగం చేసే అవకాశం ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి విన్నగించుకుంటున్నాం ఇట్లు అనుమోలు ఏడుకొండల గౌడ్గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కుక్కల రాంప్రసాద్ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర ట్రెజరీ మోర్ల వెంకటకృష్ణ అడ్వకేట్ గుడిపల్లి నవీన్ కృష్ణ గౌడ జిల్లా యూత్ నాయకులు ఉప్పాల వెంకటశివరావు డాక్టర్ శివాజీ కోసూరు పూర్ణచంద్రరావు ఉప్పల రామ్మూర్తి జంపని పరుశురాం కీర్తి వెంకయ్య జల్లేల వెంకటేశ్వర్లు సొసైటీ ప్రెసిడెంట్ నుదురుపాడు మరియు కొంతమంది గౌడ సంఘం నాయకులు కళ్ళు గీత కార్మికులు తదితరులు

## ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం




రేపల్లె (జనం రిపోర్టర్ ):స్థానిక రేపల్లె మండలంలోని బాలల స్నేహ గ్రామాలైన పెనుమూడి,కారుమూరు, చోడై పాలెం, పిరాట్లంక, తుమ్మల, డే నల్లూరుపాలెం, పోటు మెరక, గ్రామాలలో ఘనంగా బాలికల దినోత్సవం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామ బాలల రక్షణ కమిటీ సభ్యులు బాలల పంచాయతీ బాలలు డ్వాక్రా సంఘం మహిళలు పెద్దలు యువకులు యువతులు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాల్గొనడం జరిగింది. అలాగే ఆయా గ్రామాలలో బాలికల అక్షరాస్యతను పెంచాలని, విద్య ఆరోగ్యం భద్రత మొదలైన విషయాలు గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన గ్రామ పంచాయతీ కార్యదర్శులు మహిళా సంరక్షణ కార్యదర్శులు మాట్లాడుతూ నేటికీ బాలికలు ఎన్నో రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యల నుంచి వారిని కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేశారు. నేడు మహిళలు అన్ని రంగాలలో ముందున్నారంటే వారికి చిన్న వయసులో బలమైన కోరిక ఉండడం వల్లనే వారు పై స్థాయికి వచ్చారని అలాగే ఇప్పుడు ఉన్న బాలికలు కూడా లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్షణం తగ్గట్టుగా ప్రణాళిక చేసుకునే వారు ప్రయాణించే మార్గం వైపు మనం అందరం కృషి చేద్దామని తెలియజేశారు. అలాగే బాలురకు సరిపడా బాలికలు నిష్పత్తి లేదని స్త్రీ పురుష నిష్పత్తి కూడా చాలా తక్కువ ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామం మహిళలు, సచివాలయం సిబ్బంది అంగన్వాడీ వర్కర్లు మహిళా పోలీసులు యానిమేటర్లు అలాగే చైల్డ్ రైట్స అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ కోఆర్డినేటర్లు ఝాన్సీ లక్ష్మి, ప్రసన్న, రత్న ఏంజెల్ నళిని పాల్గొనడం జరిగింది.

## లారీ స్టాండ్ లో ఆగడాలు ఆగేనా



పెదకాకాని (జనం రిపోర్టర్ ):గుంటూరు నల్లచెరువు లారీ స్టాండ్ లో ఆగడాలు అంతా ఇంతా కాదు మున్సిపల్ వర్కర్స్ కాలనీ లారీ స్టాండ్ లో కొందరు డ్రైవర్లు ఓనర్లు మద్యం సేవిస్తూ ఇస్తారాజ్యంగా వచ్చి పోయే ఆడవారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నారు గురువారం రాత్రి ఒక మహిళపై అసభ్యంగా ప్రవర్తించడంతో వారు పోలీసులు ఆశ్రయించారు అయితే లారీ స్టాండ్ యజమానులు డ్రైవర్లు సదరు వ్యక్తులు శిక్షించాలని చెప్పినప్పటికీ తిరిగి అదే వ్యక్తిని బాధ్యత మహిళా కుటుంబం పైకి శుక్రవారం ముసుగు వెళ్ళిపోయారు ఫిర్యాదు చేసిన పాపానికి వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇకనైనా ఇక్కడ నుండి లారీ స్టాండ్ ను ఊరు బయట ఏర్పాటు చేసి ఇక్కడ నుండి తీసివేయాలని ఆ కాలనీవాసులు కోరుకుంటున్నారు లారీ స్టాండ్ వద్దకు




కాలనీవాసులు పెద్ద ఎత్తున వచ్చి పోలీస్ అధికారులకు లారీ స్టాండ్ ఓనర్స్ కు విన్నవించుకున్నారు మహిళలపై అసభ్యకరంగా మద్యం సేవించి లాటి డ్రైవర్లు చేస్తున్న ఆగడాలను పోలీసులు వివరించారు వారు తగిన చర్యలు తీసుకుంటామని మహిళలకు హామీ ఇచ్చారు

## బోధిగుప్ప గ్రామాన్ని సందర్శించిన సీఐ మరియు ఎస్సై.



ఎటపాక (జనం రిపోర్టర్ ):జనం రిపోర్టర్ : ఎటపాక సిఐ యం కనప్పరాజు మరియు ఎస్సై జి అప్పలరాజు వారి సిబ్బందితో కలసి శుక్రవారం నాడు ఎటపాక మండలం కన్నాయిగూడెం పంచాయతీ పరిధిలోగల బోధిగుప్ప గ్రామం వెళ్లి అక్కడ గ్రామ ప్రజలతో మాట్లాడి వారి అవసరములు తెలుసుకున్నారు. వారికి ముఖ్యముగా విద్య, వైద్యం,తాగునీరు సదుపాయాల గురించి మాట్లాడి సంబంధిత అధికారులతో పరిష్కారం చేస్తామన్నారు.గ్రామ ప్రజలందరూ మంచిగా వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకోవాలని, సమాజంలో గౌరవంగా బతకాలని,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచనలు ఇచ్చారు. నేడు అభివృద్ధి చెందుతున్న సమాజంలో అభివృద్ధికి తూట్లు పొడుస్తున్న నక్సలిజం వైపు ఎవరూ వెళ్ళవద్దని ,వాళ్లకు సపోర్ట్ చేయవద్దని అక్కడ ప్రజలకు చూచించడం అయింది , సన్మార్గంలో అందరూ తమ కుటుంబంలో సంతోషంగా గడపాలని సూచించడమైనది.ఏ ఇబ్బంది ఉన్న పోలీస్ వారు మీ ముందు ఉంటారు అని భరోసా ఇవ్వడం అయ్యింది,సమాచారం ఏమైన ఉన్న ఎటపాక పోలీస్ వారికి తెలియజేయగలరు అని తెలయజేయడం అయ్యింది.

## వ్యాకుల మాత జాతర మహోత్సవం



విజనగరం జిల్లా : కొత్తవలస మండలం,(జనం రిపోర్టర్ ): కొండ డాబాలు వద్ద ఉన్న వ్యాకు ల మాత జాతర మత సామరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ ఆలయానికి 132 ఏళ్ల విశిష్ట స్థావ ముంది ఈ జాతరకు . పుణ్య క్షేత్ర డైరెక్టర్ గురు శ్రీ. డా.. గొంగాడ రాజు ఆద్యరంలో నవదిన పూజ ప్రార్థనలు ప్రారంభం తేదీ 24-1-2025 2-2-2025 తేదీ వరకు పూజ ప్రార్థనలు జరుగుతాయని అన్నారు పర్వదిన



కార్యక్రమంలో ఫిబ్రవరి రెండో తేదీని వ్యాకుల మాత పుణ్యక్షేత్ర యాత్రకి మహోత్సవం జరుగుతుందని అన్నారు అనంతరం రోజుకి 300 మంది పైగా నవదిన పూజ ప్రార్థన హాజరవుతారని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారని అన్నారు పునీత యోహాను గురువివిద్యాలయం సిస్టర్స్ విచారణ సలహా సంఘం భక్త సంఘాలు యువతి యువకులు మరియు విశ్వాసులు తదితరులు పాల్గొంటారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు ఈ పుణ్యక్షేత్రానికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని వైద్య సదుపాయం వాహనాలపై వచ్చిన వారికి పార్కింగ్ సదుపాయం మంచినీటి సదుపాయం సమకూర్చమని గొంగాడ రాజు అన్నారు

## బాలికలకు వ్యాసరచన పోటీలు



రేపల్లె (జనం రిపోర్టర్ ):అంతర్జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్ నందు విద్యార్థునులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగిందని ఐసిడిఎస్ సిడిపిఓ సుచిత్ర తెలియజేశారు ఈ సందర్భంగా సుచిత్ర మాట్లాడుతూ బాలికల దినోత్సవ సందర్భంగా బాలికలకే ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు ఆలీ నగర్లో బాలింతరాలచే మొక్కను నాటించడం జరిగిందన్నారు ప్రతి అంగన్వాడీ కేంద్రంలోనూ అంతర్జాతీయ బాలికల దినోత్సవం జరపటం జరిగిందని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు

## బాలికల చదువు భవితకు వెలుగు



ఎటపాక (జనం రిపోర్టర్ ): అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాకమండలం,గౌరిదేవి పేటబాలికల చదివే భవిష్యత్తుకు వెలుగు బాటలు వేస్తుందని, బాలికలను చదివించే బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరికి ఉందని గౌరీ దేవి పేట గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మ సర్పంచ్ శివకనకరాజు అన్నారు. ఎటపాక మండలం గౌరిదేవిపేటలో మహిళా పోలీస్ ఇందిరా ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ముమ్మడివరం మండల పరిషత్ పాఠశాలలో గౌరిదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మహిళల ప్రాధాన్యతను వివరిస్తూ బాలికలు శిక్షణతో ఉన్నత చదువులు చదివి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టాలని ఎటువంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏ బి ఆర్ డిగ్రీ కళాశాల లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం



రేపల్లె (జనం రిపోర్టర్ ):స్థానిక ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల రేపల్లె ప్రిన్సిపల్ డాక్టర్ టి సి రవిచంద్ర కుమార్ అధ్యక్షతన మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి రేపల్లె రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య విశిష్ట అతిథిగా. శ్రీమతి అవర్ణ రామకృష్ణ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ ముఖ్యఅతిథిగాను. అధికార అతిథిగా శ్రీమతి ఎం సుచిత్ర రేపల్లె సిపిడిఓ ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి ప్రసంగించారు.బాలికలు అని రంగాలలో ప్రస్తుతం ముందడుగులో ఉన్నారని ఇంకా ఉన్న అడ్డంకులను కూడా అధిగమించాలని సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మహిళా సాధికార విభాగం మెంబర్ శ్రీమతి ఎన్ సుభాషిణి ఐక్య కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ నరసయ్య మరియు రేపల్లె రెడ్ క్రాస్ సొసైటీ మెంబర్ శ్రీ కరీముల్లా ఇతర అధ్యాపక బృందం పాల్గొనడం జరిగినది...

## జాతీయ బాలికల దినోత్సవం



పెదకాకాని(జనం రిపోర్టర్ ): పెదకాకాని మండలం కేంద్రమైన పెదకాకాని పోలీస్ స్టేషన్ నందు మంగళగిరి గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ఇంచార్జ్ సిస్టర్ లతా గారి ఆధ్వర్యంలో జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని పెద్దకాకాని పోలీస్ స్టేషన్ నందు డిఎస్పీ శ్రీ మురళీకృష్ణ గారు మరియు చేసిన ఎస్ హెచ్ ఓ గారైన శ్రీ నారాయణ స్వామి సమక్షంలో బాలికలు బంగారం వారి బాల్యం కాపాడటం మన బాధ్యత అనే గోడపత్రికను ఆవిష్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో డిఎస్పి మురళీకృష్ణ మాట్లాడుతూ బాలికల యొక్క బాధ్యత ఆరోగ్యం విద్యపై బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలి బాలికలో అందరూ కూడా బడిలో ఉండేలా చూడాలి అని తెలిపారు తదనంతరం పెదకాకాని జడ్పీ స్కూల్ నందు బాలబాలికలను జాతీయ బాలిక దినోత్సవం పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినాము ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గారైన అలివేలు మంగ మాట్లాడుతూ బాలికలపై జరుగుతున్న ఎంత సప్తై ప్రతి ఒక్కరూ రిపోర్ట్ చేయాలని రిపోర్ట్ చేయడంలో జాబ్ చేయకూడదని బాలికలందర్నీ డాలర్లతో సమానంగా చూడాలి. సమాజ హక్కులను వారికి కల్పించాలి అని కుటుంబంలో లింగ వివక్షతను రూపుమాపాలని తెలియజేస్తూ బాలికలందరికి ఆరోగ్య సేవలు మంచి పౌష్టికాహారం అందించాలని తెలియజేశారు బాలికలందరూ భద్రత కొరకు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ని గుర్తుపెట్టుకోవాలని తెలుపుతూ పిల్లలందరితో జాతీయ బాలిక దినోత్సవం యొక్క ఉజ్వల భవిష్యత్తు కోసం బాలికలు సాధికారిక అనే అంశంపై ప్రతిజ్ఞ చేయడం జరిగింది అనంతరం జాతీయ బాలిక దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ గోడపత్రికడం సచివాలయాల యందు పెదకాకాని ఎంపీపీ స్కూల్ నందు ఎంఈఓ ఆఫీసర్ నందు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆఫీస్ సిబ్బంది ఎంపీపీ స్కూల్ హెచ్ఎం గారైన ఆనందరావు గారు అండ్ టీచర్స్ మహిళా పోలీసులు మరియు గుడ్ షెఫర్డ్ ప్రతినిధి ఈ విధలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## పెదకాకాని ఎంపీటీసీల గౌరవ వేతనాలు వెంటనే చెల్లించాలి



పెదకాకాని(జనం రిపోర్టర్ ):పెద్దకాకాని మండల ఆఫీసు నందు మండల సర్వసభ్య సమావేశంలో గందరగోళం ఎంపీటీసీ సభ్యులకు గౌరవేత్తలు ఇవ్వకుండా అధికారులు వేధిస్తున్నారని ఆరోపించారు ఎంపీటీ సభ్యులు సమాధానం చెప్పిన తర్వాతే సభ కొనసాగించాలని పట్టుబట్టడంతో తాత్కాలికంగా నిలిచిపోయిన మండల సర్వసభ సమావేశం

## ఎన్టీపీసీలో కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం భద్రత ఏర్పాట్ల పై సమీక్షా....

### అన్ని శాఖల సమన్వయంతో ప్రశాంతమైన వాతావరణం లో, ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి....




రామగుండం:(జనం రిపోర్టర్ ):రామగుండం: రామగుండం పోలీస్ కమీషనరేట్ కార్యాలయం లో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అధ్యక్షతన ఈ నెల 28న. జిల్లా పరిషత్ పాఠశాల, జ్యోతి నగర్ ఏన్టీపీసీ లో జరిగే ఎన్టీపీసీలో 2400 మెగా వాట్ల కొత్త ప్లాంట్ నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం కు సంబంధించి పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ వేణు, పెద్దపల్లి డీసీపీ చేతన, ఏన్టీపీసీ, రెవిన్యూ అధికారులు, ఇతర శాఖ ల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశం లో పటిష్టమైన భద్రత బందోబస్త్ ఏర్పాట్లు, కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, చర్యలు, ఎన్ని గ్రామాలు, ఎంతమంది ప్రజలు హాజరు అవుతారు, సమావేశం లో పాల్గొనే ముఖ్యమైన వారి లిస్ట్ గురించి, పాస్ ల ఇష్యూ, బారికేటింగ్ ఏర్పాటు, మీటింగ్ ఏర్పాట్లు, పబ్లిక్ ఎంట్రీ, ఎగ్జిట్ దారుల గురించి, ఆఫిషల్స్ వచ్చే దారిలో బందోబస్త్ , పబ్లిక్ వచ్చే దారిలో శీఘ్ర ప్రతిస్పందన బృందం ల ఏర్పాటు, పబ్లిక్ మీటింగ్ పబ్లిక్ గ్యాలరీ లో పోలీస్ సిబ్బంది ఏర్పాటు, ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ డైవర్షన్స్, పార్కింగ్ స్థలాలు గురించి, పబ్లిక్ భోజనాలకి సంబంధించిన ఏర్పాటు స్థలం, ఎప్పటి నుండి ఇప్పటి వరకు మీటింగ్ కార్యక్రమం, సమావేశం లో ఏర్పడే ప్రధాన సమస్యలు, వాటిపై ముందస్తు చర్యల పై చర్చించడం జరిగింది. ఈ సమావేశం లో పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) వేణు




, పెద్దపల్లి డీసీపీ చేతన , స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, చందన్ కుమార్ సమంత, ఏన్టీపీసీ, సిజీఎమ్ బి. కె. శికధర్ హెడ్ అఫ్ ఎచ్ ఆర్ , బినోయ్ జోషి ఎ జి ఎం , ప్రవీణ్, డి జి ఎం (ఎచ్ ఆర్ ), కె. వి. రావు,డి జి ఎం (ఇ ఎం జి ), బి గంగయ్య ఆర్డీవో పెద్దపల్లి, ది. వి. కె శాస్త్రి డి సి, సి ఐ ఎస్ ఎఫ్ ,ఎం. వాసంతి తహసిల్దార్ కమాన్పూర్, జ్యోతి తహిసిల్దార్ పాలకుర్తి, తూము రవీందర్, తాసిల్దార్, అంతర్గం, టి రాజలింగు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్, కుమారస్వామి తహసిల్దార్ రామగుండం, బిక్షపతి,ఇ ఇ , టీజీపీసీబీ ఆర్ ఓ , రామగుండం, వీరేష్,ఎ ఇ ఇ ,టీజీపీసీబీ, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఏన్టీపీసీ ఎస్ఐ ఉదయ్ కుమార్, అంతర్గం ఎస్ఐ వెంకట్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి,ఏన్టీపీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవ చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నాం

### అమరచింత మునిసిపాలిటి చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి



అమరచింత (వనపర్తి జిల్లా ప్రతినిధి) (జనం రిపోర్టర్ ):ఐదు సంవత్సరాలు ప్రజాసేవ చేసేందుకు అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, వైస్ చైర్మన్ జిఎస్ గోపి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పాలకమండలి సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు చైర్పర్సన్, వైస్ చైర్మన్ కోఆప్షన్



సభ్యులు మాట్లాడుతూ ఈ ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధిని సభాముఖంగా పంచుకున్నారు. కొత్త మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధి, ఆటంకాలను నిర్మోహమాటంగా మాట్లాడుకున్నారు. వైస్ చైర్మన్ జిఎస్ గోపి మూడో వార్డు కౌన్సిల్ విజయ రాములు మాట్లాడుతూ మున్సిపాలిటీలో జరిగిన కొన్ని సంఘటనలను గుర్తు చేశారు. మున్సిపాలిటీలో ముఖ్యంగా అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడి ఉన్నామని అన్నారు. అభివృద్ధి లో చైర్పర్సన్ భర్త నాగభూషణం గౌడ్ సహకరించలేదని సభాముఖంగా ఆరోపించారు. విధుల కేటాయింపుల్లో కౌన్సిలర్లపై చిన్న చూపు ఉందని అన్నారు. గత ప్రస్తుత కమిషనర్లు అలాగే గతంలో పనిచేసిన అకౌంటెంట్ పాలకమండలి సభ్యులకు సహకరించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వారు సహకరించకుంటే అభివృద్ధి ఎలా చేస్తామని అన్నారు. ఏది ఏమైనా ఈ ఐదు సంవత్సరాల కాలంలో మున్సిపాలిటీ అభివృద్ధి విషయంలో ఎవరినైనా నొప్పించి ఉంటే తమను క్షమించాలని చైర్పర్సన్, వైస్ చైర్మన్ కౌన్సిలర్లు కోరారు. ఈ కాలంలో తమకు సహకరించిన మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది, విద్యుత్ సిబ్బంది, ఆర్పీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మున్సిపల్ అధికారులు పాలకమండలి సభ్యులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

## సిపిఎం ఏపీ 27వ రాష్ట్ర మహాసభలు



రేపల్లె (జనం రిపోర్టర్ ): ఫిబ్రవరి 1,2,3 తేదీలో న నెల్లూరుజరిగే సభలను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు తెలియజేశారు శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరణ ఆనంతరం సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మట్లాడుతూలి రాష్ట్రంలో నిత్యం ప్రజాసమస్యలు మీద పోరాటాలు నిర్వహించే సిపిఎం పార్టీ ఇప్పటికే కింద స్థాయి మండల,పట్టణ జిల్లా మహాసభలు పూర్తిచేసుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజా సమస్యలను గుర్తించడం జరిగింది, నెల్లూరులో జరిగే రాష్ట్ర మహాసభల్లో రాష్ట్రంలో ప్రజాసమస్యలు మీద పలు తీర్మానాలు చేయుటం,రాబోయకాలంలో రాష్ట్రంలో నిర్వహించే పోరాటాలకు ప్రణాళికను రూపొందించుకోవడం జరుగుతుంది,రాష్ట్రంలో ప్రధానంగా విశాఖ స్టీల్ కు సొంతగనులు ఇవ్వాలని,టిడ్కో గృహాలను లబ్దిదారులకు వెంటనే అందజేయాలి, ట్రూఅప్ చార్జీలు పేరుతో పెంచిన కరెంటు చార్జీలను రద్దుచేయాలి, స్మార్ట్ మీటర్ల పెట్టడం ఆపివేయాలి,కొత్తగా ఏర్పడిన అన్ని జిల్లాలు సమగ్రముగా అభివృద్ధి చేయాలని సిపిఎం మహాసభ డిమాండ్ చేస్తుంది.దేశ సార్వభౌమత్వం, లౌకికవాదం,సమాఖ్య స్ఫూర్తి, సామాజికన్యాయం,ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి కార్మికులు, రైతులు,వ్యవసాయ కార్మికులు, మహిళలు,విద్యార్థులు,యువజనులు,నిరుద్యోగులు,ఉద్యోగ,ఉపాధ్యాయ, మధ్యతరగతి రంగాల సమస్యలపై నిరంతరం సిపిఎం ఆందోళనలు నిర్వహిస్తున్నది.ప్రజలపై భారాలు మోపే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలా విధానాలకు వ్యక్తిరేకంగా నికరంగా సిపిఎం పోరాడుతున్నది.ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్వహణ కోసం జరుగుతున్న సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు కే.ఆశీర్వాదం, కేవి.లక్ష్మణరావు,వై.నవీన్ తదితరులు పాల్గొన్నారు...

## మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20 వర్థంతి.




పొన్నూరు (జనం రిపోర్టర్ ):రాయలసీమ ముద్దుబిడ్డ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 20 వర్ధంతిని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా యువత అధ్యక్షుడు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెనాలి రామలింగేశ్వర పేట తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ పరిటాల రవీంద్ర బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయన బ్రతికున్నంత కాలం బడుగు, బలహీనవర్గాలు పేదల కోసమే పాటు పడి ఎంతోమందికి పేదలకు సామూహిక వివాహాలు జరిపిస్తూ పేదలు అందరికీ అండగా ఉండేవాడు అన్నారు. మహా నాయకుడిని దారుణంగా కొన్ని కిరాయి మూకలు హత్య చేయటం దారుణం అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎంతో నష్టం అని ఆ నష్టాన్ని పుచ్చడం కోసం తనయుడు పరిటాల శ్రీరామ్ తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడి రాయలసీమలో మేము ఉన్నాం అని చెప్పడంటూ పేదలకు ఆయన ఎంతో అండగా ఉంటూ పరిటాల రవీంద్ర ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్నారు. ప్రతి ఒక్కరూ పరిటాల రవీంద్ర కు నివాళులు అర్పించాలని కందుల వేణు వర్ధన్ కోరారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



ఎన్టీఆర్ జిల్లా,(జనం రిపోర్టర్ ): విజయవాడ, జనవరి 24: దావోస్ పర్యటన ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని శుక్రవారం నాడు ఉండవల్లి నివాసము నందు మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందజేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.

## డివిసి అభయ పథకం చెక్కుల పంపిణీ..








పొన్నూరు (జనం రిపోర్టర్ ):ధూళిపాళ్ల ..క్షీర విప్లవ సారధి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ రెవెన్యూ శాఖ మాత్యులు, సంగం డెయిరి మాజీ చైర్మన్ స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి 31వ వర్ధంతి సందర్భంగా వడ్లమూడి సంగం డెయిరీ ఆవరణలో శుక్రవారం ఏర్పాటు చేసిన సంగం డెయిరీ డివిసి అభయ పథకము ద్వారా పాల ఉత్పత్తి దారులు/ పాల కేంద్ర సిబ్బంది మరణ సహాయార్థం చెక్కులను ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పంపిణీ చేశారు. వివిధ గ్రామాలకు చెందిన పాడి రైతులు మరణించిన వారికి , సంగం డెయిరీ లో ఉద్యోగస్తులుగా పనిచేసి మరణించిన వారికి, పాడి గేదెలు చనిపోయిన రైతులకు డివిసి అభయ పథకం ద్వారా మొత్తంరూ .13.66 534 లక్షలు లబ్ధిదారులకు ఆయన అందించారు. కార్యక్రమంలో సంగం డెయిరీ పాలక మండలి సభ్యులు రైతులు పాడి రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పాలక మండలి సభ్యులకు ఘన సన్మానం



అమరచింత వనపర్తి జిల్లా (జనం రిపోర్టర్ ):అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, వైస్ చైర్మన్ జిఎస్ గోపి, కో ఆప్షన్ కౌన్సిలర్లు శానవాజ ఖాన్ షాహిన్ రఫీ లక్ష్మీ వెంకటేష్ మంగ లావణ్య సింధు రాజకుమార్ మాధవి పారుపల్లి ఉషారాణి రాజశేఖర్ రెడ్డిను బీఆర్ఎస్ నేతలు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సభలో పాల్గొని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్ మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎస్సే రాజు బీఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షులు ముదిరాజు రమేష్ అక్కల నరసింహులు గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిన్న బాలరాజు అబ్రహం చిన్న నరసింహతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సురక్షిత ప్రయాణానికి హెల్మెట్ తప్పనిసరి :ఏసిపి తిలక్

### వాహనం రోడ్డుపై వస్తే తలకు హెల్మెట్ తప్పనిసరి :సీఐ వైవి ఎల్ నాయుడు








ఎన్టీఆర్ జిల్లా,(జనం రిపోర్టర్ ):సుక్షిత ప్రయాణానికి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని నందిగామ డివిజన్ అధికారి ఏసిపి తిలక్ తెలిపారు.నందిగామ పట్టణ శివారు వై జంక్షన్ దగ్గర హెల్మెట్ లేకుండా ప్రయాణం చేసే వారిని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ తిలక్ మాట్లాడుతూ చాలామంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించని కారణంగానే రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడుతున్నారని తెలిపారు. హెల్మెట్ లేని కారణంగా తలకు తీవ్ర గాయాలయి ప్రాణాలు కోల్పోతున్నారని హెల్మెట్ ధరించడంతో కలిగే ప్రయోజనాలను వాహనాదారులకి వివరించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డుపై ప్రయాణం చేసి గమ్యానికి చేరుకోవాలని తెలిపారు. సీఐ వైవిల్ నాయుడు మాట్లాడుతూ యువత రోడ్డు ప్రమాదాలపై అవగాహన ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని తెలిపారు. రోడ్డుపై ద్విచక్ర వాహనం వస్తే తప్పనిసరిగా హెల్మెట్ తోనే రావాలని తెలిపారు.అనంతరం మద్యం సేవించి, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్ధాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డు నిబంధనల ప్రకారం వాహనదారులు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ ఎస్ఐ అభిమన్యు, ట్రాఫిక్ ఎస్సై నరేష్, ఇన్స్పెక్టర్ పూర్ణిమ పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సచివాలయ పోలీస్ పాల్గొన్నారు.

## నర్సంపేట డిపోలో ఘనంగా డ్రైవర్స్ డే వేడుకలు

### డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ




వరంగల్ (జనం రిపోర్టర్ ): డ్రైవర్స్ డే సందర్భంగా నర్సంపేట డిపో ఆవరణలో డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ డ్రైవర్లకు గులాబీ పుష్పాలు, అరటిపండ్లు అందించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నర్సంపేట పాఠశాల విద్యార్థిని విద్యార్థులు మరియు డిపో ఉద్యోగులతో కలిసి పట్టణంలో సేఫ్ డ్రైవింగ్ సేవ్ లైఫ్ అనే నినాదాలు చేసుకుంటూ ప్లకార్డులతో రోడ్డు మీద వెళ్లే వాహన డ్రైవర్లకు గులాబీ



పుష్పాలు అందించుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకుంటూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం డిపో ఆవరణలో కార్యక్రమంలో రోడ్డు భద్రతా నియమాలు అందులో డ్రైవర్ల పాత్ర అనే అంశం మీద వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్స్ ల్యాండ్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ , ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు మరియు డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , ఎం ఎఫ్ ప్రభాకర్, సూపర్ వైజర్లు,సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి,ఆఫీస్ స్టాఫ్, ఉద్యోగులు వెంకటేశ్వర్లు, బండి బాబు, రవీందర్, శశిధర్, సాంబయ్య మరియు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు ప్రాంతాల్లో గంజాయిని

### అక్రమంగా రవాణా రవాణా చేస్తున్న వారిని పట్టుకున్న ఏసిపి తిలక్



ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల, (జనం రిపోర్టర్ ):ంచికచర్ల మండల పరిధిలో రెండు ప్రాంతాల్లో గంజాయిను అక్రమంగా రవాణాను చేస్తున్న వారిని పట్టుకుని ఏసిపి తిలక్ ఆధ్వర్యంలో మీడియా ముందు ప్రవేశపెట్టారు.గంజాయి రవాణా చేస్తున్న 13 మంది వ్యక్తులను అదుపులో తీసుకొని 2 లక్షల 50 వేల ఖరీదు చేసే 10 కేజీల గంజాయిని పట్టుకొని 8 సెల్ ఫోను 2 బైక్ లను ఒక కారును స్వాధీనం చేసుకొని,ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టుకు హాజర పరుస్తున్నట్లు ఏసిపి మీడియా సమావేశంలో వెల్లడించారు,పట్టుబడిన 13 మంది కంచికచర్ల, వీరులపాడు మండలం మరియు తెలంగాణ రాష్ట్రం కోదాడకు చెందిన వారని తెలంగాణ రాష్ట్రం భద్రాచలం ఏజెన్సీ ప్రాంత నుండి తీసుకువచ్చి చిన్న చిన్న పొట్లాలుగా ఏర్పాటు చేసి అమ్మకాలు జరుపుతుండగా,మెరుపు దాడులు నిర్వహించి పట్టుకున్నట్లుగా పేర్కొన్నారు ఏసిపి తిలక్...

## గురుదక్షిణ స్వచ్చంద సంస్థ లో ఘణంగా జరిగిన శ్రీ రాం వెంకటేష్ ఎం.ఎస్ పుట్టినరోజు వేడుకలు



వరంగల్ (జనం రిపోర్టర్ ): వెంకటేష్ వారి తల్లీ దండ్రులు శ్రీ రాం విజయ్ పాల్ పెరికి రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ ఎస్ డబ్ల్యూ జలజ దంపతులు అన్నయ్య వదిన గార్లు గురుదక్షిణ సంస్థ నిత్యాన్నదానం లో గత రెండు సం రాలుగా అనేకమంది అవసరర్థులకు మహొన్నత అన్నప్రసాద వితరణ నిమిత్తం ఆర్థిక సహాయం అందచేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా తాము మాత్రమే సంతోషించడం కాకుండా అనేకమంది ఆకలి కి ఎదురు చేసే అవసర్థులకు ఆహారం అందించడం తమకు ఎంతో తృప్తిగా ఉందని తెలియచేయగా ఈ అన్నదానంలో పాలు పొందిన వృద్దులు కడు పేదలు మానసిక వికలాంగులు అందులు సంస్థ నిర్వాహకులుదొంగరి నవీన్ కుమార్ అంకతి రాజేందర్ కందిమల్ల బుచ్చిలింగయ్య శ్రీ రాం




విజయ్ కుమార్ వాలంటీర్ సురేష్ స్థానికులు పాల్గొన్నారు.శ్రీ రాం వెంకటేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో దాతలు ముందుకొచ్చి సహాయం అందచేస్తే మరింత మందికి ఆహారం అందచేయగలమణి నిర్వాహకులు ధనలక్ష్మి శ్రీనివాస్ కోరడమైనది. 7382873955 9391343822 దాతలు ఈ నెంబర్లను సంప్రదించగలరు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన సదస్సు

### వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో




ప్రత్తిపాడు(జనం రిపోర్టర్ ):కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గము ప్రత్తిపాడు టిడిపి కార్యాలయం లో శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహన



సదస్సు నిర్వహించడం జరిగింది. ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి పార్టీల తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. మరో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు ఎమ్మెల్సీ ఎన్నికలకు పనిచేసే విధానం, ఓటింగ్ సరళి , ఓటింగ్ ప్రాధాన్యత క్రమం,, ఓటర్ల వివరాల సేకరణ , ఎన్నికల ప్రచార నిర్వహణ వంటి అంశాలుపై నియోజవర్గ శ్రేణులకు అవగాహన కల్పించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత ఓటుతో అత్యధిక మెజార్టీతో తనని గెలిపించాలని, తన గెలుపు కోసం కూటమి శ్రేణులు విస్తృత ప్రచారం చేయాలని కోరారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ రాజశేఖర్ విజయం తథ్యం అన్నారు . కార్యక్రమంలో బిజెపి నియోజక వర్గ కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు మరియు ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## సమాచార హక్కు రక్షణ చట్టం 2005 నర్సంపేట యూత్ ప్రెసిడెంట్ గా భూక్యా నాగరాజు ఎన్నిక



(జనం రిపోర్టర్ ):సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ రాష్ట్ర కమిటీ సూచనల మేరకు నర్సంపేట నియోజక వర్గం యూత్ ప్రెసిడెంట్ గా భూక్యా నాగరాజు ను నియమించడం జరిగింది. ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ, డివిజన్ కమిటీ కు నా యొక్క కృతజ్ఞతలు. ఎన్నిక అనంతరం నర్సంపేట వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలీ మోహన్ మాట్లాడుతూ చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి. ముఖ్యంగా సహచట్టం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. సహచట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం పొందవచ్చు. అని ప్రభుత్వ పథకాల కార్యక్రమంలో నిధులు వివరాలు ఖర్చుల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత జవాబుదారితనం సాధ్యమవుతుందన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ సహా చట్టం అమలుకు ప్రభుత్వం అధికారులతో కలిసి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీజిల్లా ప్రదానకార్యదర్శి మేడిపల్లి సుధాకర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి రొట్టే సురేష్, నల్లబెల్లి వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల పవన్, నల్లబెల్లి ప్రధాన కార్యదర్శి గండు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ ప్రాముఖ్యత




పెదకాకాని(జనం రిపోర్టర్ ):పెదకాకాని మండలం అనమర్లపూడి మండల పరిషత్ ఉప్పర్ ప్రైమరీ స్కూల్ నందు ఎస్జీటీ సీనియర్ గా పనిచేస్తున్న రాచకొండ నిర్మల కుమారి స్వయంగా చిన్ని బొమ్మలకు బాలబాలికలకు యూనిఫామ్ తయారు చేసి వాటిని విద్యార్థుల ముందర ప్రదర్శించి యూనిఫామ్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు డ్రెస్ కోడ్ వలన విద్యార్థులందరూ సమానంగా నివేద మతాల కులాల ప్రాంతాలకు చెందిన విద్య లయంలో యూనిఫామ్ డ్రెస్ కోడ్ వలన చక్కటి పరిశుభ్రత వాతావరణ ంలో విద్య అభ్యసించడం ఎంతో ముఖ్యం యూనిఫాంలో భిన్నత్వంలో ఏకత్వం కనిపిస్తుంది అన్నారు మన రంగులు వేరైనా విద్యార్థుల రంగు ఒకటే చిన్న బొమ్మలకు నిర్మల కుమారి స్వయంగా తయారు చేసి దానికి చాలా కష్టించి చేయవలసి వచ్చింది అన్నారు యూనిఫామ్ బొమ్మల ప్రదర్శన 26 రిపబ్లిక్ డే రోజున గుంటూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరుగు కార్యక్రమానికి ఎంపిక చేయటం జరిగిందని తెలియజేశారు

## భీమారం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులచే రోడ్డు భద్రత, నియమాలపై ప్రజలకు అవగాహన ర్యాలీ....

### విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలి.... జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు..



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 24. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల జోన్ భీమారం ఎస్సై శ్వేత ఆధ్వర్యంలో... రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా స్థానిక జడ్పీ ఎస్ఎస్ పాఠశాల విద్యార్థులచే, రోడ్డు భద్రత ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించడానికి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి ర్యాలీకి జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీ ప్రారంభించడం జరిగింది.ఇట్టి ర్యాలీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ ఏరియా నుండి అవడం ఎక్స్ రోడ్ వరకు నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఏసీపీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించేలాగా, ట్రాఫిక్



నియమాలను పాటిస్తూ డ్రైవింగ్ చేసేలా చూడాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయం లో ఇన్సూరెన్స్ వర్తించదు కాబట్టి ఇన్సూరెన్స్ గడువు ముగియక ముందే దానిని రినివల్ చేసుకోవాలని




సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఏసీపీ వెంకటేశ్వర్ తెలిపారు. పోలీస్ జరిమానాలు అనేవి వాహనదారులకు ఒక హెచ్చరిక లాంటిదని కాబట్టి వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఈ సందర్భంగా ఏసీపీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఏసిపి వేంకటేశ్వర్లు , ఎస్సై శ్వేత, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మాచర్ల, ఆనంద్ పాల్, కానిస్టేబుల్ కిరణ్, నసీర్, రవళి, స్రవంతి, హోం గార్డ్ లాస్మయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుళాయి చెరువులో చేపలు పట్టేశారు. విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీటీసీ నాగరాజు



మొగల్తూరు,(జనం రిపోర్టర్ ):: తమ గ్రామ పంచాయతీ పరిధికి చెందిన కుళాయి చెరువులో కొందరు అక్రమంగా చేపలు పట్టేసారని వారతిప్ప ఎంపీటీసీ తిరుమాని నాగరాజు, పెదసింగ్ నాగేశ్వరరావులు ఆరోపించారు. శుక్రవారం వారు వారతిప్పలో విలే కరులతో మాట్లాడుతూ వారతిప్ప పంచాయతీ రక్షిత మంచినీటి ప్రాజెక్టు చెరువులో గల మత్య సంపదను వేలం వేయకుండా గ్రామానికి చెందిన బర్రి నాగరాజు, తిరుమాని వెంకటేశ్వర్లు, కొల్లాటి బాబూరావులు శుక్రవారం వేకువ జామున పట్టేసుకున్నారన్నారు. సుమారు రూ.90వేలు విలువ గల పంచాయతీకి చెందిన మత్యసంపద కోల్పోవడం జరిగిందని సంబందిత భాద్యులను గుర్తించి వారిపై తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

**ఈవోఆర్డీ నవీన్ వివరణ,**

వారతిప్ప పంచాయతీ మంచినీటి ప్రాజెక్టు చెరువులోని మత్య సంపదను తీసేందుకు నిబందనల ప్రకారం వేలం నిర్వహించి విక్రయించినట్టు ఈవోఆర్డీ ఎం.నవీన్ కిరణ్ వివరించారు. డిఎల్పివో నుండి నిర్దేశిత ధరకు వేలం నిర్వహించగా హెచ్చుపాటదారుకి పాత ఖరారు చేశామన్నారు.

## పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన వారికీ 14 రోజుల రిమాండ్

### జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : తాండూర్ (జనం రిపోర్టర్ ):తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కల్గించిన వారికీ 14 రోజుల రిమాండ్ విధించడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలిపినారు అట్టి వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.తేదీ 23.01.2025 నాడు మధ్యాహ్నం 2 గంటలకు విలమూన్ గ్రౌండ్ లో మొదటి గ్రూప్-లో 1. విన్ను, 2. బి శ్రీకాంత్, 3. బి. టిల్లు అలియాస్ శ్రీధర్ , 4. శ్రీకాంత్, 5. మల్లు, 6. కార్తీక్, 7. మనీ, 8. వంశీ, 9. మధు మరియు ఇంకొంతమంది, రెండవ గ్రూప్- లో 1. శివప్రసాద్ , 2. కిరణ్, 3. శివప్రసాద్ నివాసం కందనెల్లి, 4. నిఖిల్, 5. ప్రమోద్, 6. సోమేశ్ మరియు ఇంకొంతమంది పాత గొడవలను మనసులో పెట్టుకొని ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా చేతులతో కొట్టుకోనుచుండగా, ఇట్టి గొడవ పై డైల్ -100 కాల్ రాగా బ్లూ కొల్ట్ కానిస్టేబుల్స్ సత్తార్ మరియు సాయి రాం లు వెళ్లి అట్టి గొడవను ఆపడానికి ప్రయత్నించుచుండగా, ఇంద్రానగర్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు 1. బాతుల శ్రీకాంత్ తండ్రి బాతుల శ్రీనివాస్, వయస్సు : 27 సంవత్సరాలు, 2. బాతుల టిల్లుఏశ్రీధర్ తండ్రి బతుల శ్రీనివాస్ , వయస్సు:22 సంవత్సరాలు, నివాసం ఇంద్రనగర్, లు పోలీసులతో దురుసుగా వ్యవహరించి వారి వీధులకు ఆటంకం కలిగించడం జరిగింది. ఇట్టి విషయంలో తాండూరు పోలీస్ స్టేషన్ నందు నిన్న కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి కేసులో ఈరోజు తేదీ 24.01.2025 నాడు ఇట్టి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరచగా వారికి 14 రోజులు రిమాండ్ విధిస్తూ జైలుకు పంపించడం జరిగింది. ఎవరైనా వ్యక్తులు పోలీస్ విధులకు ఆటంకం కలిగించినట్లు అయితే వారిపై చట్ట రీత్యా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలిపినారు.

## : ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థులకు డ్రైవర్ల కు అవగాహన...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 24.శుక్రవారం రోడ్డు మాస ఉత్సవాల సందర్భంగా రామగుండం ట్రాఫిక్ సిఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన గురించి స్కూల్ విద్యార్థులకు, ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు బస్టాండు ఆవరణలో ఉన్న ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది.గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ నుండి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వరకు ర్యాలీగా స్కూల్ పిల్లలు, ఆర్టీసీ డ్రైవర్ అండ్ కండక్టర్ ర్యాలీ వెళ్లడం జరిగింది. ప్రజలు అందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని,




పిల్లలు వాళ్ళ తల్లిదండ్రులను తప్పనిసరిగా హెల్మెట్ ధరించమని చెప్పాలని సిఐ వారికి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ హరి శేఖర్, సంతోష్ కుమార్, ఆర్ టీ ఓ అధికారులు పాల్గొనడం జరిగింది. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లు యూనిఫామ్ ధరించి ఉన్న కొంతమందికి విద్యార్థులచే పుష్పగుచ్చాలు ఇవ్వడం జరిగినది.

## గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు దళిత కమిషనర్ పై నిరాధార ఆరోపణలు చేయడం తగదని మాల మహానాడు రాష్ట్ర కన్వీనర్ కొర్రపాటి సురేష్ హెచ్చరించారు.



(జనం రిపోర్టర్ ):గుంటూరులోని హెూటల్ గీతా రెసిడెన్సి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు..కార్పొరేషన్ లో వైసీపీ కార్పొరేటర్ల అవినీతి బాగోతాలు ఎక్కడ బయటపడతాయేమోనని



భయపడి కమిషనర్ పులి శ్రీనివాసులు పై వేధింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు.మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి తొలగించాలని, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.దళిత ఐఏఎస్ కమిషనర్ పులి శ్రీనివాసులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.మేయర్ పై కలెక్టర్ కు, జాతీయ,రాష్ట్ర ఎస్సీ కమిషన్ మానవ హక్కుల కూడా ఫిర్యాదు చేస్తామని తెలిపారు.వైసిపి పాలనలో జరిగిన నిధుల వినియోగంపై సిట్ లేదా సిఐడి దర్యాప్తు కోరితే ఎవరు అవినీతికి పాల్పడ్డారు తేలుతుందని అన్నారు.

## రీ సర్వేలో ఎటువంటి వివాదాలు లేకుండా ఉండాలి.



మొగల్తూరు(జనం రిపోర్టర్ ): రీసర్వే పారదర్శకంగా ఎటువంటి వివాదాలకు తావు లేకుండా ఉండాలని తహసీల్దార్ కె.రాజ్ కిషోర్ ఆదేశించారు. మండలంలోని కెపిపాలెం గ్రామంలో గత మూడు రోజులుగా చేస్తున్న రీసర్వేను శుక్రవారం ఆయన పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామస్థులు, రైతులు స్థలం వివాదం లో ఉన్నవారు రీ సర్వే సిబ్బందికి సహకరించి ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా సర్వే పూర్తయ్యేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి నాగేశ్వరరావు గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు, వీఆర్ ఏ లు పాల్గొన్నారు.

## 3వ.డివిజన్ అంబెడ్కర్ భవనం లో ఈదునూరి మల్లేష్ ఆధ్వర్యంలో ఆయుశ్మన్ భారత్ హెల్త్ కార్డు పై అవగహన...



రామగుండం(జనం రిపోర్టర్ ):రామగుండం:జనవరి 24.శుక్రవారం 3వ.డివిజన్ అంబెడ్కర్ భవనం లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఆదేశానుసారం, ఆయుశ్మన్ భారత్ హెల్త్ కార్డు లింకూ చేయడం కోసం 30 సంవత్సరాలు పైబడిన వారందరు లింకు చేయించుకోవాలని కోరాడం జరిగింది. ఈ కార్యక్రమంలో 3వ.డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి మల్లేష్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గోలి వాడ చంద్రకళ ఎ ఎన్ ఎం సుగున, ఆశ జయశ్రీ, భాగ్యలక్ష్మి, నాస సునీత, ఎన్ రెడ్డి, భాగ్య కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల అభివృద్ధితోనే దేశ పురోభివృద్ధి వి రజని సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి




(జనం రిపోర్టర్ ): సమాజంలో బాలికల సమగ్ర అభివృద్ధి తోనే దేశ పురోభివృద్ధి జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వి రజని అన్నారు. శుక్రవారం జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అమరచింత పట్టణంలోని దేశాయ్ మురళీధర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో బాలురతోపాటు బాలికలను సమానంగా చూస్తూ అవకాశాలు కల్పిస్తే బాలికలు ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తారని వివరించారు. బాలికలు




అన్ని రంగాలలో రాణించేందుకు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చేయూత నివ్వాలని సూచించారు బాలికలకు అవసరమయ్యే వసతులను వనరులను కల్పిస్తే అవకాశాలను అందిపుచ్చుకొని సమాజ శ్రేయస్సులో భాగస్వాములు అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు బాలికల కోసం ప్రభుత్వాలు పలు చట్టాలను తీసుకొస్తున్నాయని సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలుపరుస్తున్నాయని వాటిని వినియోగించుకోవాలని చెప్పారు ఈ సందర్భంగా నందిని అనే విద్యార్థి చికాగోలో వివేకానందుడు ఇచ్చిన ప్రసంగాన్ని భరతమాతగా ఏకపాత్రాభినయం చేసి ఆకట్టుకున్నారు కళాకారుడు రాజశేఖర్ అమ్మ బాలికలు మహిళలపై పాడిన పాటలు అమితంగా ఆకట్టుకున్నాయి గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల విజేతలక లకు ఆమె బహుమతుల అందజేశారు అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆమె క్రీడా పోటీలను ప్రారంభించారు భవిత కేంద్రంలో విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు సదస్సులో సఖి లీగల్ కౌన్సిల్ డి కృష్ణయ్య మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలన్నారు మహిళా సమస్యల పరిష్కారానికి సఖి కేంద్రాలు వేదికలుగా నిలిచాయని సఖి కేంద్రం మహిళలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ సదస్సులో మండల విద్యాధికారి భాస్కరరావు ప్రధానోపాధ్యాయులు కళావతమ్మ కరుణాకర్ పారా లీగల్ వాలంటీర్లు అహ్మద్ రాజేంద్ర కుమార్ కలంపాష భవిత నిర్వాకురాలు స్వప్న ఉపాధ్యాయులు లోక్ అదాలత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్ సిరిసిల్ల పర్యటనలో ప్రోటోకాల్ వివాదం



రాజన్నసిరిసిల్లజిల్లా: సిరిసిల్లలో కేటీఆర్ పర్యటన సందర్భంగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. శుక్రవారం(జనవరి24) సాయంత్రం సిరిసిల్లలో కొద్దిసేపట్లో కేటీఆర్ ప్రారంభిస్తారనగా కమ్యూనిటీ హాలుకు మున్సిపల్ అధికారులు తాళం వేశారు.కేటీఆర్‌తో కమ్యూనిటీ హాల్ ప్రారంభింపచేయడానికి పాలకవర్గం సిద్ధం చేసుకుంది. అయితే ఈ ప్రారంభంపై ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కమ్యూనిటీ హాల్ పనులు ఇంకా పూర్తి కాలేదని,ప్రోటోకాల్ పాటించి కమ్యూనిటీ హాల్‌కు విప్ ఆది శ్రీనివాస్ పేరు వేయలేదని ?ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ నేతలు అడ్డుకట్ట వేశారు. అయితే శుక్రవార సిరిసిల్లలో కేటీఆర్ పర్యటించి పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సిరిసిల్లలో కేటీఆర్ ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ పక్క నియోజకవర్గమైన వేములవాడకు కాంగ్రెస్ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. విప్ పదవిలో ఉన్న తమ నేత పేరును పక్క నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాలపై రాయకపోవడం ఆది శ్రీనివాస్ వర్గీయుల ఆగ్రహానికి కారణమైనట్లు చెబుతున్నారు.

## జనవరి 27న రవీంద్రభారతిలోఎఫ్-టామ్ 'వారధి'

**జనవరి 27న రవీంద్రభారతిలోఎఫ్-టామ్ 'వారధి'**
**టీఏఎంసీసీఐ ప్రారంభోత్సవం, లోగో ఆవిష్కరణ కార్యక్రమాలు**
**ఎఫ్-టామ్ అధ్యక్షుడు గంజి జగన్‌బాబు వెల్లడి**




ముంబై: హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జనవరి 27న 'వారధి'కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ తెలుగు అసోసియేషన్స్ ఆఫ్ మహారాష్ట్ర (ఎఫ్-టామ్) అధ్యక్షుడు గంజి జగన్‌బాబు తెలిపారు. మూడు రాష్ట్రాల వ్యాపారాలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ కార్యక్రమం లక్ష్యమని ఇందులో భాగంగా తెలంగాణ-ఆంధ్రప్రదేశ్-మహారాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (టీఏఎంసీసీఐ) సంస్థ ప్రారంభోత్సవం, లోగోఆవిష్కరణతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, అవార్డుల ప్రదానం జరగనుందని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, నటుడు సాయికుమార్ ముఖ్యఅతిధులుగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్రల ప్రజలందరూ విచ్చేయాలని జగన్‌బాబు కోరారు.

## 'ఏపీకి పెట్టుబడులు రాకపోవడానికి కారణం 'రెడ్‌బుక్' రాజ్యాంగమే'



నగరి: పక్క రాష్ట్రాల్లో? వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని.. చంద్రబాబు ఖాళీ చేతులతో తిరిగి ఏపీకి వచ్చారని మాజీ మంత్రి ఆర్కే రోజా అన్నారు. శుక్రవారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఏపీకి పెట్టుబడులు రాకపోవడానికి రెడ్‌బుక్ రాజ్యాంగమే కారణమన్నారు. చంద్రబాబు దావోస్ టూర్ అట్టర్ ఫ్లాప్. పొరుగు రాష్ట్రాల వారు పెట్టుబడులతో వస్తుంటే.. చంద్రబాబు అండ్ కో కట్టుకథలతో ఏపీకి వస్తోంది" అని రోజా దుయ్యబట్టారు. "వైఎస్ జగన్ పాలనలో లా అండ్ ఆర్డర్ ఎంతో చక్కగా మెయింటెయిన్ చేశారు. మూడు పోర్టుల పనులు పరుగులు పెట్టించారు. చంద్రబాబు, లోకేష్ తీరుతో దావోస్‌లో ఒక్క రూపాయి పెట్టుబడి కూడా రాలేదు. స్పెషల్ ఫ్లైట్లు, సూట్లు, బూట్ల పేరుతో కోట్లు ఖర్చు పెట్టారు. అంత పెద్ద వేదికపై రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చితికిపోయిందని చంద్రబాబు చెప్పారు. ఎన్నికల సమయంలోనూ రూ. 10 లక్షల కోట్ల అప్పు ఉందని అబద్ధాలు చెప్పారు. అబద్ధాలు, కట్టుకథలు, పచ్చమీడియాతో ప్రజలను మభ్యపెట్టారు. దావోస్‌లోనూ అదే తరహా మభ్య పెట్టాలని చూశారు. కానీ, చంద్రబాబు మాటలు విని పెట్టుబడిదారులు పారిపోయారు" అని రోజా చెప్పారు."వైఎస్ జగన్‌ను చూసి అదానీ, అంబానీ, జిందాల్ పెట్టుబడులు పెట్టేందుకు వచ్చారు. చంద్రబాబును, ఆయన పరిపాలన చూసి ఒక్క పారిశ్రామికవేత్త అయినా వచ్చారా?. మీ అరాచక రెడ్‌బుక్ పాలన చూసి పెట్టుబడుదారులు భయపడుతున్నారు. ఏపీ ముఖం పెట్టుకుని ఏపీకి వస్తున్నారు. ప్రజలకు ఏం చెప్పాలనుకుంటున్నారు. రాష్ట్ర పరువు కాపాడాలని ఆ ముగ్గురికి విజ్ఞప్తి చేస్తున్నా. పవన్‌ను చంద్రబాబు ఎందుకు దావోస్ తీసుకెళ్లలేదు?. పవన్ వస్తే లోకేష్ స్థాయి తగ్గిపోతుందని తీసుకెళ్లలేదా?." అంటూ రోజా ప్రశ్నలు గుప్పించారు.

## బాబూ.. ఒక్క మెడికల్ కాలేజైనా తెచ్చావా




తాడేపల్లి: ప్రైవేటు మీద ఉన్న ఆసక్తి చంద్రబాబుకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలపైన లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు మాజీమంత్రి సీదిరి అప్పలరాజు. కేంద్రంతో భాగస్వామ్యంతో ఉండి కూడా చంద్రబాబు మెడికల్ కాలేజీలు తీసుకురాలేదని మండిపడ్డారు. అలాగే, మాకు మెడికల్ సీట్లు వద్దని లేఖ రాసిన ఏకైక ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వమే అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీమంత్రి సీదిరి అప్పలరాజు మీడియాతో మాట్లాడుతూ.. 'ఏపీలో ఒకే టర్మ్‌లో 17 మెడికల్ కాలేజీలు తీసుకువచ్చిన ఘనత వైఎస్ జగన్‌ది. పద్నాలుగేన్నరేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు.. ఒక్క మెడికల్ కాలేజీ కూడా తీసుకురాలేదు. ప్రైవేటు మీద ఉన్న ఆసక్తి చంద్రబాబుకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలపైన లేదు. కేంద్రంతో భాగస్వామ్యంతో ఉండి కూడా చంద్రబాబు మెడికల్ కాలేజీలు తీసుకురాలేదు. వైఎస్ జగన్ తీసుకువచ్చిన విధానాలను చూసి కేంద్రం, ఇతర రాష్ట్రాలు ముందుకెళ్లాయి. పులివెందులలో మెడికల్ సీట్లు వద్దని కూటమి ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. మాకు మెడికల్ సీట్లు వద్దని లేఖ రాసిన ఏకైక ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వమే. 750 మెడికల్ సీట్లు రాకుండా కూటమి ప్రభుత్వం అడ్డుపడింది' అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# రసవత్తరంగా ఢిల్లీ రణం




శీతలగాలులు కమ్మేసిన సమయంలోనూ దేశ రాజధాని ఎన్నికల హంగామాతో వేడెక్కుతోంది. ఫిబ్రవరి 5న జరిగే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల సమరంలో రాజకీయ పక్షాల 'ఉచిత హామీల' వ్యూహం ఊపందుకుంది. మహిళా ఓటర్లను కేంద్రంగా చేసుకొని ఎన్నికల మేనిఫెస్టోలలో పార్టీలు పోటా పోటీగా వాగ్దానాల వర్షం కురిపిస్తున్నాయి. 2012 నుంచి ఢిల్లీలో ఆధిపత్యం చూపుతున్న అధికార ఆప్, దాని ప్రధాన ప్రత్యర్థి బీజేపీలు రెండూ ఏక తీరున ఎడాపెడా హామీలిస్తుంటే, పోగొట్టుకున్న పట్టును వెతుక్కుంటూ కాంగ్రెస్ కొత్త ఉచితాల ప్రకటనలతో ఊపిరి పీల్చుకోవాలని చూస్తోంది. ఆప్ తన మేనిఫెస్టోలో సీనియర్ సిటిజన్లందరికీ ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యచికిత్స, ఆటోడ్రైవర్లకు 5 గ్యారెంటీలు, అద్దెకున్నవారికి సైతం ఉచిత విద్యుత్, నీటి పథకం వర్తింపు లాంటివి ప్రకటించింది. బీజేపీ తన మేనిఫెస్టోలో హోలీ, దీపావళికి ఉచిత గ్యాస్ సిలిండర్లతో పాటు, గర్భిణు లకు రూ. 21 వేలు, ప్రతి నెలా మహిళలకు రూ. 2.5 వేలు సహా పలు హామీలిచ్చింది. ఇప్పటికే తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్ని బీజేపీ తోసిపుచ్చకపోవడం ఢిల్లీ నమూనాను సమర్థించ డమేనని ఆప్ ఎద్దేవా చేస్తుంటే... బీజేపీ మాత్రం ఆప్ మాటలు ధయాధర్మం చేస్తున్నామన్నట్లున్నా యనీ, తమది మాత్రం సమాజ సమగ్రాభివృద్ధికై సాగిస్తున్న సంక్షేమ వాగ్దానమనీ వాదిస్తోంది. వెరసి, మాటల యుద్ధంతో 70 స్థానాల ఢిల్లీ పీఠానికి పోటీ రసవత్తరంగా మారింది. 1993 నవంబర్‌లో తొలి ఢిల్లీ శాసనసభ ఏర్పాటైంది. అప్పటి నుంచి గమనిస్తే, ప్రజా ఉద్యమాలు పెల్లుబికిన ప్రతిసారీ జాతీయ రాజధానిలో అధికారం చేతులు మారిందని విశ్లేషణ. 1998లో షీలా దీక్షిత్ అధికారంలోకి వచ్చినా, 2013లో ఆమెను గద్దె దింపి అరవింద్ కేజ్రీవాల్ పీఠమెక్కినా... ప్రతి అసెంబ్లీ ఎన్నిక ముందు ఏదో ఒక ప్రజాందోళన జరిగిందని విశ్లేషకులు గుర్తు చేస్తుంటారు. 1998 నవంబర్‌లో ఎన్నికలైనప్పుడు అంతకంతకూ పెరుగుతున్న ధరలు సహా ప్రజల కోపకారణాలే ఊతంగా షీలా అధికారంలోకొచ్చారు. అంతకు కొద్దినెలల ముందు లోక్‌సభ ఎన్నికల్లో మంచి విజయం సాధించిన బీజేపీ తీరా ఢిల్లీ ఎన్నికల్లో ఓటమి పాలైంది. అలాగే, 2013లో నిర్భయ కేసులో ప్రజ్వరిల్లిన ప్రజాగ్రహం, అవినీతి అంశాల ఆసరాతో, ఉచిత విద్యుత్, నీటి సరఫరా హామీలు అండగా కేజ్రీవాల్ జయకేతనం ఎగరేశారు. సంక్షేమ పథకాలతో 2015, 2020లోనూ గట్టెక్కారు. పదేళ్ళ పైగా 'ఆప్' అధికారంలో ఉన్నందున ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత సహజమే. దాన్ని తమకు అనుకూలంగా మలుచుకోవాలని బీజేపీ అన్ని అస్త్రాలూ వాడుతోంది. కాంగ్రెస్ సైతం తానేమీ తక్కువ కాదన్నట్టు వ్యవహరిస్తోంది. చిత్రమేమిటంటే ప్రభుత్వ వ్యతిరేకత ఎంతున్నా అదేమీ పట్టనట్టు ఆప్, దాని అధినాయకత్వం ప్రచారంలో దూసుకుపోతున్నాయి. ఢిల్లీ ఓటర్ల మనసెరిగి ప్రవర్తించడంలో ఆరితేరిన అధికార పక్షం గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లోనూ సంక్షేమ పథకాలు, తాయిలాలతో వారిని ఆకట్టుకోగలిగింది. ఈసారి కూడా పేద, ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్య బీమా అందిస్తామంటూ ఆప్ భారీ వాగ్దానమే చేసింది. నిజం చెప్పాలంటే, ఇతర పార్టీలు సైతం తన దోవ తొక్కక తప్పని పరిస్థితిని కల్పించడంలో కేజ్రీవాల్ విజయం సాధించారు. ఒకప్పుడు 'ఎన్నికల ఉచిత మిఠాయిలు' అంటూ ఈసడించిన ప్రధాని మోదీ సైతం చివరకు ఢిల్లీలో వాటికే జై కొట్టడం గమనార్హం. ఆప్ మళ్ళీ పగ్గాలు పడుతుందా, లేక పొరుగున హర్యానాలో అనూహ్య విజయంతో ఆశ్చర్యపరిచిన బీజేపీ ఢిల్లీలోనూ ఆ మ్యాజిక్ చేస్తుందా అన్నది ఆసక్తికరం. చిరకాలంగా లోక్‌సభలో బీజేపీకీ, అసెంబ్లీలో ఆప్‌కూ అనుకూలంగా వ్యవహరిస్తూ వస్తున్న ఓటర్లు ఈసారీ అలాగే చేస్తారా అన్నది ప్రశ్న. ఆప్‌కు ఒకప్పుడున్న అవినీతి రహిత ఇమేజ్, సామాన్యులకు సానుకూలమనే పేరు ఇప్పుడు దెబ్బతిన్నాయి. కేంద్ర దర్యాప్తు సంస్థల వలలో పార్టీ నేతలు చిక్కగా, కేంద్రం నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్‌తో ఘర్షణతోనే పుణ్యకాలం హరించుకు పోవడం ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బే. ప్రతి ఎన్నికనూ జీవన్మరణ సమస్యగానే భావించే బీజేపీ ఎప్పటిలానే డబుల్ ఇంజన్ సర్కార్ నినాదంతో ముందుకొచ్చింది. నిరుటి లోక్‌సభ ఎన్నికల్లో 'ఇండియా' కూటమి భాగస్వాములుగా సీట్ల పంపిణీతో చెట్టపట్టాలేసుకున్న ఆప్, కాంగ్రెస్‌లు ఈసారి పరస్పరం కత్తులు దూసుకోవడమూ విడ్డూరమే. మరోపక్క భుజాలపై పార్టీ కండువాలు మార్చిన నేతలు పలువురు కొత్త జెండాతో బరిలో అభ్యర్థులుగా నిలవడం కార్యకర్తలకూ, పార్టీ నేతలకే కాదు... ఓటర్లకూ చీకాకు వ్యవహారమే. ఇలాంటి 20 మంది నేతల భవితవ్యం ఢిల్లీ కొత్త పీఠాధిపతిని నిర్ణయిస్తుందని అంచనా. అవన్నీ ఎలా ఉన్నా ప్రధాన చర్చనీయాంశం మాత్రం ఉచిత హామీలే. సమాజంలో అంతరాలు అంతకంతకూ అధికమవుతున్న పరిస్థితుల్లో అణగారిన వర్గాల సముద్ధరణకు చేయూత నివ్వడం సమంజసం. అయితే, విద్య, వైద్యం, వ్యవసాయం లాంటి రంగాల్లో పెట్టుబడులు పెంచి, అట్టడుగు వర్గాలను పైకి తీసుకురావడం దూరదృష్టి గల పాలకులు చేయాల్సిన పని. అవసరం లేని ఉచితాలపై మాత్రం అప్రమత్తంగా ఉండాలి. ఎన్నికల జాతరలో తాత్కాలికంగా పైచేయి అనుచితమైన ఉచితాలను పార్టీలు ప్రకటిస్తే, ఆ మాటలు నీటి మీది రాతలుగా మిగిలిపోతాయి. అథవా అమలు చేసినా, ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమై, పాలనారథం తలకిందులయ్యే ప్రమాదమూ ఉంటుంది. అభివృద్ధి మంత్రానికీ, అధికారం కోసం పప్పుబెల్లాలు పంచాలనుకొనే ఉచితాల తంత్రానికీ నడుమ పోటీలో ఢిల్లీ జనం ఎటు మొగ్గుతారన్నది ఓట్ల లెక్కింపు జరిగే ఫిబ్రవరి 8న చూడాలి.

# బీజేపీ నుంచి సీఎం ఆఫర్ వచ్చింది.. సిసోడియా సంచలన వ్యాఖ్యలు



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయం మరోసారి రసవత్తరంగా మారింది. ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సీఎం మనీశ్ సిసోడియా సంచలన వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కామ్ కేసులో తాను తీహార్ జైలులో ఉన్న సమయంలో బీజేపీ తనకు ముఖ్యమంత్రి పదవిని ఆఫర్ చేసిందని చెప్పుకొచ్చారు. అయితే, తాను బీజేపీ ఆఫర్‌ను నిరాకరించినందుకే ఎక్కువ సమయంలో జైలు ఉన్నట్టు తెలిపారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రకంపనలు రేపాయి. తాజాగా ఆప్ సీనియర్ నాయకుడు మనీశ్ సిసోడియా మాట్లాడుతూ.. ఆప్‌పై బీజేపీ చేసిన కుట్రలు ఎవరికీ తెలియవు. ఇతర పార్టీల నుంచి నేతలను కొనుగోలు చేయడమే బీజేపీ వారి విధానం. బీజేపీని వ్యతిరేకించే ప్రతిపక్ష నేతలను టార్గెట్ చేసుకుంటారు.. వాళ్ల మాట వినకపోతే తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపిస్తారు. ప్రజా సంక్షేమం, స్కూల్స్, ఆసుపత్రులు, ప్రజల అవసరాలతో కాషాయ పార్టీ నేతలకు అవసరం లేదు. కేవలం అధికారం కోసమే బీజేపీ ఆరాటపడుతుంది. లిక్కర్ స్కామ్ కేసులో నన్ను అన్యాయంగా జైలులో పెట్టారు. నేను జైలులో ఉన్న సమయంలో బీజేపీ నాకు సీఎం పదవిని ఆఫర్ చేసింది. బీజేపీలో చేరాలని.. అలా అంగీకరిస్తే , ఆప్ ఎమ్మెల్యేలను విడగొట్టి, తనకు ముఖ్యమంత్రి పదవి ఇస్తానని ఆఫర్ చేసింది. ఈ ఆఫర్ నిరాకరిస్తే ఎక్కువ కాలం కటకటాల వెనుక ఉంచుతామని బీజేపీ చెందిన ఒంక నేత బెదిరించినట్టు చెప్పుకొచ్చారు. బీజేపీ ఆఫర్ నిరాకరించిన కారణంగానే ఎక్కువ రోజులు జైలులో ఉన్నట్టు తెలిపారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు ఢిల్లీ రాజకీయంలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇదిలా ఉండగా.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు దేశరాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఢిల్లీలో మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, సిసోడియా, ఎమ్మెల్సీ కవిత సహా పలువురు జైలుకు వెళ్లారు. ఇక, ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో మనీష్ సిసోడియా 2023లో అరెస్ట్ అయ్యారు. దాదాపు 17 నెలల పాటు తీహార్ జైలులో శిక్ష అనుభవించారు. గతేడాది ఆగస్టులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ ఇవ్వడంలో జైలు నుంచి విడుదలయ్యారు. ఇక, త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో జాంగ్‌పురా నుంచి సిసోడియా పోటీ చేస్తున్నారు. మరోవైపు.. ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీల నేతలు తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నారు. ఎన్నికల్లో కొద్దిరోజులే సమయంలో ఉన్న నేపథ్యంలో ఎన్నికల ప్రచారంలో స్పీడ్ పెంచారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్, బీజేపీ మధ్య గట్టి పోటీ ఉండనుంది. 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఘన విజయం సాధించింది. ఇక్కడ మొత్తం 70 సీట్లకు గాను ఆప్ 62 సీట్లు గెలుచుకోగా, బీజేపీ కేవలం 8 సీట్లు మాత్రమే గెలుచుకుంది. కాంగ్రెస్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. ఒక్క అభ్యర్థి కూడా గెలవలేకపోయారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5వ తేదీన ఎన్నికలు జరగనుండగా.. ఎనిమిదో తేదీన తుది ఫలితాలు వెలువడనున్నాయి.

# అప్రమత్తత అంతంత మాత్రమే..ఆడపిల్లల రక్షణ గాలికి!

- రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులపై తరచూ అత్యాచారాలు, లైంగిక వేధింపుల ఘటనలు
- 'బద్లాపూర్'ఘటనతో అన్ని ప్రభుత్వ స్కూళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటుకు బీఎంసీ నిర్ణయం
- ముంబై పరిధిలోని పాఠశాలలకు మాత్రమే పరిమితమైన వైనం
- విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రుల భయాందోళనలు
- సంఘటనల సమయంలోనే హడావుడి నిర్ణయాలు
- ఆ తరువాత వాటి ఊసే లేదంటూ విమర్శ



దాదర్: విద్యార్థులపై అత్యాచారాలు, లైంగిక దాడుల ఘటనలు తరుచూ వెలుగులోకి వస్తున్నప్పటికీ అనేక బృహన్ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) స్కూళ్లలో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు ప్రక్రియ ఇంతవరకూ పూర్తికాలేదు. దీంతో విద్యార్థుల భద్రత ముఖ్యంగా ఆడపిల్లల రక్షణ గాలికి వదిలేసినట్లైంది సుమారు నాలుగు నెలల కిందట బద్లాపూర్‌లోని ఓ పాఠశాలలో ఇద్దరు చిన్నారులపై లైంగిక దాడుల ఘటన జరిగిన సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై ప్రజలు, ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ముంబైసహా తూర్పు, పశ్చిమ ఉప నగరాల్లో ఉన్న అన్ని బీఎంసీ పాఠశాలల్లోని తరగతి గదుల్లో, కాంపౌండ్, పాఠశాల ఆవరణలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని బీఎంసీ పరిపాలనా విభాగం నిర్ణయం తీసుకుంది. కానీ ముంబై సిటీ పరిధిలో ఉన్న బీఎంసీ పాఠశాలల్లో మాత్రమే సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసి చేతులు దులుపుకుంది. పశ్చిమ, తూర్పు ఉప నగరాల్లోని 356 పాఠశాలల్లో ఇంతవరకు వాటి ఊసే లేదు. నిధుల కొరత వల్ల వాటిని ఏర్పాటు చేయలేదని బీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల భద్రత అంశం మరోసారి తెరమీదకు వచ్చింది.

### 'బద్లాపూర్'ఘటనతో మళ్లీ తెరమీదకు...

ముంబై, ఉప నగరాల్లో బీఎంసీకి చెందిన ప్రాథమిక, సెకండరీ పాఠశాలల్లో దాదాపు మూడు నుంచి నాలుగు లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఏడున్నర వేలకుపైగా ఉపాధ్యాయులు బీఎంసీ పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్నారు. వీరిలో పురుషులతో పోలిస్తే మహిళా ఉపాధ్యాయుల సంఖ్య అధికం. దీంతో వారికి కూడా రక్షణ కల్పించాల్సిన బాధ్యత బీఎంసీపై ఉంది. పాఠశాల తరగతి గదుల్లో, కాంపౌండ్‌లో, ఆవరణలో విద్యార్థులపై లైంగిక దాడులు, వేధింపులు చోటుచేసుకుంటే సీసీ టీవీ కెమరాల్లో రికార్డయిన వీడియో దృశ్యాలు నిందితులను గుర్తించడానికి ఎంతో దోహద పడతాయి. దీంతో బీఎంసీకి చెందిన అన్ని పాఠశాలల్లో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని బీఎంసీ పరిపాలన విభాగం నిర్ణయం తీసుకుంది. గతంలో జరిగిన సంఘటనలతో అప్రమత్తమైన బీఎంసీ అన్ని స్కూళ్లలోనూ సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. కానీ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోడ్, గత మూడేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న బీఎంసీ ఎన్నికలు, ఇతర అనివార్యకారణాలవల్ల కెమెరాల ఏర్పాటు ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. కానీ బద్లాపూర్ ఘటనతో ఈ అంశం మళ్లీ తెరమీదకు రావడంతో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుకు సలహాదారుల కమిటీని నియమించి టెండర్ల ప్రక్రియను పూర్తిచేసింది.

### ఈ 'ఆర్థిక బడ్జెట్'లో నిధుల మంజూరు?

బీఎంసీకి పరిధిలో మొత్తం 479 పాఠశాలుండగా వీటిలో ముంబై సిటీలో ఉన్న 123 పాఠశాలల్లో 2,832 సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కానీ నిధుల కొరత వల్ల ఉప నగరాల్లో ఉన్న 356 పాఠశాల్లో మాత్రం ఇంతవరకూ ఏర్పాటు చేయలేదు. చివరకు బీఎంసీ అదనపు కమిషనర్ అమిత్ సైనీ జోక్యం చేసుకుని నిధుల మంజూరుకు ఆదేశించారు. కానీ అదే సమయంలో అసెంబ్లీ ఎన్నికల నగారా మోగడంతో కోడ్ అమలులోకి వచ్చింది. దీంతో నిధులు మంజూరు ప్రతిపాదన అటకెక్కింది. ఫలితంగా ఉప నగరాల్లోని 356 పాఠశాలల్లో సుమారు ఆరువేల సీసీ టీవీ కెమరాలు ఏర్పాటుచేసే ప్రక్రియ పెండింగులో పడిపోయింది. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు, ఫలితాల తంతు పూర్తయి కొత్త ప్రభుత్వం కూడా ఏర్పాటైంది. దీంతో ఈ పాఠశాలల్లో సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుకు దాదాపు రూ.54 కోట్లు అవసరం కావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలో ప్రవేశపెట్టే ఆర్థిక బడ్జెట్‌లో నిధులు మంజూరుచేసి పనులు ప్రారంభించాలని బీఎంసీ యోచిస్తోంది.

# కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్.. బీజేపీలోకి మేయర్, కార్పొరేటర్లు



కరీంనగర్: బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా భావించే కరీంనగర్‌లో ఆ పార్టీకి తాజాగా బిగ్ షాక్ తగలింది. ఆ పార్టీకి చెందిన కరీంనగర్ నగర మేయర్ సునీల్‌రావుతో పాటు 10 మంది కార్పొరేటర్లు కమలం తీర్థం పుచ్చుకోనున్నారు. శనివారం(జనవరి25) కేంద్ర మంత్రి బండి సంజయ్ సమక్షంలో వీరంతా బీజేపీలో చేరనున్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి బీఆర్ఎస్ పార్టీకి ప్రతి ఎన్నికలోనూ కరీంనగర్ ?ప్రజలు అండగా నిలబడ్డారు. ఉప ఎన్నికల్లోనూ పార్టీకి ఘన విజయాలు అందించారు.2023 చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ కరీంనగర్ ప్రజలు బీఆర్ఎస్ ఎమ్మెల్యేనే గెలిపించారు. అయితే తర్వాత ఏడాది 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం కరీంనగర్‌లో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ పడింది. ఇక్కడి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి బీజేపీ తరపున ఎంపీగా బండి సంజయ్ ఘన విజయం సాధించి కేంద్ర మంత్రి అయ్యారు. ఈ నేపథ్యంలో కరీంనగర్‌లో పార్టీకి కీలక నేతగా ఉన్న సునీల్‌రావు బీజేపీలోకి వెళుతుండడం పార్టీ వర్గాలను కలవరపరుస్తోంది.

## గోదావరి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం



హైదరాబాద్: గోదావరి జలాల విషయంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే.. రేవంత్ సర్కార్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని మండిపడ్డారు. సీఎం రేవంత్‌కు ఏపీని ఆపటం చేతకాకుంటే.. అఖిలపక్షాన్ని తీసుకుని పోవాలి. సీఎం రేవంత్ గురుదక్షిణ చెల్లించుకుంటున్నారన్న అనుమానం కలుగుతుందంటూ హరీష్‌రావు వ్యాఖ్యానించారు. బంకచర్ల ద్వారా 200 టీఎంసీలను ఏపీ తరలించుకుపోతుంటే.. రేవంత్ మౌనంగా ఉండటానికి కారణమేంటి?. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రానికి ఉత్తరాలు రాస్తున్నారు. ఏపీ, కర్ణాటకలు గోదావరి జలాలు తరలించుకుపోతే దావోస్, ఢిల్లీ యాత్రల్లో బిజీగా ఉన్నారు. గోదావరి నీటిని ఏపీ.. తుంగభద్ర నీళ్లను కర్ణాటక తరలించుకుపోతున్నాయి. అపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండా నీటిని తరలించుకుపోతుంటే సీఎం, ఇరిగేషన్ మంత్రి ఎందుకు స్పందించరు?. ఇరిగేషన్ శాఖమంత్రిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫెయిల్. ఉత్తమ్‌కు చేతనైతే.. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలి" అంటూ హరీష్‌రావు డిమాండ్ చేశారు. "హక్కుగా రావాల్సిన నీటిని కూడా 13 నెలలుగా తెలంగాణ ప్రభుత్వం సాధించలేకపోయింది. ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు నుంచి 40వేల కోట్లు ఏపీకి ఇప్పిస్తామని నిర్మలా సీతారామన్ హామీ ఇచ్చారు. తుంగభద్ర నుంచి నీళ్లు రాకుండా కర్ణాటక అడ్డుకుంటోన్న సీఎం స్పందించటం లేదు." అని హరీష్‌రావు పేర్కొన్నారు.

## పట్టుబడ్డ అంతర్జాతీయ నకిలీ కరెన్సీ నేరస్తుడు



హైదరాబాద్:ఫేక్ కరెన్సీ తయారు చేస్తున్న అంతర్జాతీయ నేరగాడిని అరెస్టు చేసినట్లు రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. ఈ విషయమై శుక్రవారం(జనవరి24) సుధీర్‌బాబు మీడియాతో మాట్లాడారు. 'ఎల్‌బీనగర్ ఎస్ఓటీ,పహాడి షరీఫ్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నకిలీ కరెన్సీ నోట్లు తయారు చేసే అంతర్జాతీయ నేరస్తుడు నవీన్‌కుమార్‌ను పట్టుకున్నారు. నవీన్ కుమార్ మహబూబ్‌నగర్ జిల్లావాసి. నవీన్‌కుమార్ వద్ద నుంచి ఐదు లక్షల రూపాయల నకిలీ కరెన్సీ సీజ్ చేశాం. నవీన్ కుమార్ సివిల్ ఇంజినీరింగ్‌ల్ పాలిటెక్నిక్ చేశాడు. నిందితుని నుంచి ప్రింటర్,కరెన్సీ పేపర్ మెటీరియల్ స్వాధీనం చేసుకున్నాం. నకిలీ నోట్ల ప్రింట్‌కు కావాల్సిన పేపర్స్ కోల్‌కతా,గుజరాత్,విజయవాడలలో తీసుకుంటాడు' అని సుధీర్‌బాబు తెలిపారు.

## కేపీహెచ్‌బీలో ప్లాట్ల వేలంపై హైకోర్టులో విచారణ




హైదరాబాద్: కేపీహెచ్‌బీలో ప్లాట్ల వేలంపై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వాదనలు వినిపించారు. లేఅవుట్‌లో 54.29 ఎకరాల స్థలంలో ఉందన్న న్యాయమూర్తి.. అందులో 10 శాతం గ్రీనరీ కోసం వదిలేయాలి కదా అని ప్రశ్నించారు. గ్రీనరీ కోసం కేటాయించిన స్థలాన్ని ప్లాట్లుగా విక్రయిస్తున్నారా అని న్యాయమూర్తి ప్రశ్నించగా, 10 శాతం ఖాళీ స్థలాన్ని ఇప్పటికే జీహెచ్ఎంసీకి అప్పగించామని ఏజీ సమాధానమిచ్చారు. ఆసియాలోనే అతిపెద్ద, పాతదైన లేఅవుట్ కేపీహెచ్‌బీ కదా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. వేలం పాటలో ప్లాట్లు దక్కించుకున్న వాళ్లకు కేటాయింపులు చేయొద్దన్న హైకోర్టు.. లేఅవుట్‌కు సంబంధించిన పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే గురువారానికి వాయిదా వేసింది.

# ఆల్చిప్పలే దివ్యౌషధాలు!

- సూపర్ బగ్స్‌ను అంతం చేయగల సామర్థ్యం వాటికి ఉన్నట్లు గుర్తింపు
- యాంటీబయోటిక్స్ మందులను మరింత శక్తివంతం చేయగలవని ప్రయోగాల్లో వెల్లడి
- చర్మవ్యాధులు, రక్త సంబంధ ఇన్ఫెక్షన్లు, సిస్టిక్ ఫైబ్రోసిస్ వంటి అనారోగ్యాల
- తగ్గుదలకు దోహదం.. 'ప్లోస్ వన్'లో ప్రచురితమైన శాస్త్రవేత్తల పరిశోధన ఫలితాలు



హైదరాబాద్: వివిధ అనారోగ్యాలను తగ్గించడంలో యాంటీబయోటిక్ మందులు కీలకపాత్ర పోషిస్తాయన్న సంగతి తెలిసిందే. అయితే యాంటీబయోటిక్‌లకు సైతం చావని కొన్ని సూక్ష్మక్రిములను అంతం చేయగల శక్తి ఓ సముద్రజీవికి ఉందని శాస్త్రవేత్తలు తాజాగా గుర్తించారు. ఆల్చిప్పల రక్తంలోని యాంటీమైక్రోబియల్ ప్రొటీన్లు, పెప్టిన్లు సూపర్ బగ్స్‌ను సమర్థంగా చంపగలవని తేల్చారు. 'ప్లోస్ వన్'లో ప్రచురితమైన తాజా పరిశోధనల ప్రకారం ఆల్చిప్పల్లోని హీమోలింఫ్ (ఆల్చిప్పల రక్తంగా దీన్ని చెప్పొచ్చు)లో సూక్ష్మక్రిములను చంపే మాంసకృత్తులు ఉన్నాయి. అనేక ఇన్ఫెక్షన్లకు కారణమవుతున్న సూక్ష్మక్రిములను సమర్థంగా అరికట్టే శక్తి హీమోలింఫ్ ప్రొటీన్లకు ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ నేపథ్యంలో మొండి బ్యాక్టీరియా జాతుల (సూపర్ బగ్స్) పీచమణిచేలా యాంటీబయాటిక్స్ ఔషధాలను శక్తివంతం చేయడంలో ఆల్చిప్పల ప్రొటీన్లు ఉపయోగపడతాయని అంటున్నారు.

### ఏమిటీ సూపర్ బగ్స్?

స్ట్రెప్టోకాక్కస్ న్యూమోనియే అనే సూక్ష్మక్రిమి వల్ల శ్వాసకోశ ఇన్ఫెక్షన్ వస్తుంది. ఐదేళ్లలోపు పిల్లల మరణాలకు ఇదే ముఖ్యకారణం. వృద్ధులు తరచూ ఆసుపత్రులపాలవ్వడానికి కారణం కూడా ఇదే. టాన్సిలైటిస్ లాంటి శ్వాసకోశ ఇన్ఫెక్షన్ సాధారణంగా చాలా మంది చిన్నారుల్లో కనిపిస్తుంటుంది. స్ట్రెప్టోకాక్కస్ ప్యోజెనెస్ సూక్ష్మక్రిమి చర్మంపై, గొంతులో ఇన్ఫెక్షన్ కలిగిస్తుంది. ఇది నొప్పులతో రుమాటిక్ జ్వరం, రుమాటిక్ గుండె జబ్బుకు కూడా దారితీయొచ్చు. ఇటువంటి ఇన్ఫెక్షన్లకు యాంటీబయోటిక్స్ మందులు తరచూ వాడాల్సి వస్తుంది. ఈ క్రమంలోనే సూక్ష్మక్రిములు ఈ మందులకు నిరోధకత పెంచుకొని డ్రగ్ రెసిస్టెంట్ బ్యాక్టీరియాగా మారుతాయి. ఈ సూపర్ బగ్స్ కారణంగా వ్యాధులకు చికిత్స చేయడం కష్టతరంగా మారుతోంది.

### బయోఫిల్మ్‌ల రక్షణ వలయంలో..

సూపర్ బగ్స్ తమ చుట్టూతా బయోఫిల్మ్‌లు అనే రక్షణ కవచాలను రూపొందించుకొని యాంటీబయాటిక్ ఔషధాల నుంచి రక్షించుకుంటూ ఉంటాయి. ఇన్ఫెక్షన్లను కలిగించే అన్ని రకాల బ్యాక్టీరియాలు బయోఫిల్మ్‌ల రక్షణలోనే ఉంటాయి. ఈ రక్షణ వలయాన్ని ఛేదించగలగటంపైనే యాంటీబయోటిక్‌ల విజయం ఆధారపడి ఉంటుంది.

### 32 రెట్లు మెరుగుపడ్డ ఫలితాలు

ఇప్పటికే వాడుకలో ఉన్న యాంటీబయోటిక్స్‌కు ఆస్ట్రేలియా రాతి ఆల్చిప్పల ప్రొటీన్లను జోడించగా వాటి ప్రభావశీలత 3 నుంచి 32 రెట్లు మెరుగైనట్లు ప్రయోగాల్లో తేలిందని పరిశోధకులు ప్రకటించారు. చర్మవ్యాధులు, రక్త సంబంధిత ఇన్ఫెక్షన్లు, సిస్టిక్ ఫైబ్రోసిస్ వంటి సమస్యలు కలిగించే డ్రగ్ రెసిస్టెంట్ బ్యాక్టీరియాలను ఆల్చిప్పల రక్తంలోని ప్రొటీన్లు సమర్థంగా అరికట్టాయని పరిశోధకులు వివరించారు. మనుషుల కణాలపై ఎటువంటి విషపూరిత ప్రభావం లేదని స్పష్టం చేశారు. అయితే సూపర్ బగ్స్‌ను అరికట్టే ఆల్చిప్పల ప్రొటీన్లపై జంతువులు, మనుషులపై క్లినికల్ ట్రయల్స్ ఇంకా జరగాల్సి ఉంది.

### సిడ్నీ రాతి ఆల్చిప్పల్లో ఔషధ గుణాలు..

సముద్ర జలాల వల్ల కలిగే ఎన్నో ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించుకోవడానికి అవసరమైన యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్ ప్రొటీన్లు, పెప్టయిడ్లను ఆల్చిప్పలు తమ రక్తంలో ఉత్పత్తి చేసుకుంటున్నట్లు దశాబ్దాల క్రితమే శాస్త్రవేత్తలు గుర్తించారు. శ్వాసకోశ, ఇన్‌ఫ్లమేషన్ సమస్యలకు చైనా, ఆస్ట్రేలియా సంప్రదాయ వైద్యులు ఆల్చిప్పల ఔషధాలను అనాదిగా వాడుతున్నారు. ఈ దిశగా పరిశోధించిన శాస్త్రవేత్తలు.. సిడ్నీ రాక్ ఆయిస్టర్ల రక్తంలోని ప్రొటీన్లు, పెప్టయిడ్లలో స్ట్రెప్టోకాకస్ ఎస్‌పీపీ జాతి బ్యాక్టీరియాను చంపే ఔషధగుణాలు ఉన్నట్లు గుర్తించారు. సూక్ష్మక్రిముల చుట్టూ ఉండే రక్షణ కవచాన్ని ఛేదించటమే కాకుండా అది ఏర్పడకుండా చూసే శక్తి కూడా ఈ ప్రొటీన్లు, పెప్టయిడ్లకు ఉందని తేల్చారు.

# వలసదారుల పాలిట సింహస్వప్నం లేకెన్ రిలే చట్టం

### మర్యాదగా ఉండకపోతే.. స్వదేశానికి పార్సిల్ చేస్తారు

### చిన్న కేసు నమోదైనా సీన్ సితార్..



మనలో పాపం చేయని వాడు... ఎవడో చెప్పండి.. ఏ దోషం లేని వాడు ఎవడో చూపండి.. అంటూ 1976లో సి. నారాయణరెడ్డి రాసిన పాటను ఎవరైనా ట్రంప్ కు వినిపిస్తే బాగుణ్ణు. పోనీ పాట పాడడం రాకపోతే అప్పట్లో సోక్రటీస్ చెప్పిన మాటను అయినా అమెరికా అధ్యక్షుడికి ఆయనకు వినిపించండి. సోక్రటీస్ ఏమన్నారా... ఆనాటి సమాజంలో పెద్ద నేరంగా పరిగణించబడిన తప్పిదానికి పాల్పడిన ఓ మహిళను రాళ్లతో కొట్టి చంపాలని ఆనాటి గ్రీకు రాజు తీర్పు ఇచ్చారు. ఆమె ప్రాణభయంతో పరుగుపరుగున సోక్రటీస్ వద్దకు వచ్చిందట.. ఆమెను వదిలిపెట్టి తమకు అప్పగిస్తే రాళ్లతో కొట్టి చంపేస్తామని గ్రామస్తులు సోక్రటీసును కోరారట. అయితే అప్పుడు సోక్రటీస్.. అలాగే .. మీరన్నట్లుగానే ఆమెను మీకు అప్పగిస్తాను.. అయితే 'మీలో ఏనాడూ.. చిన్న పొరపాటు.. తప్పిదం.. ఏ పాపం చేయని వాళ్ళు మొదటి రాయి విసరండి. దీనికి మీ అంతరాత్మే రుజువు' అని కండిషన్ పెట్టారట. దీంతో వచ్చినవాళ్లలో ఎవరూ ఒక్క రాయి కూడా విసరాలేకపోయారట.. వచ్చినవాళ్లంతా ఏదోనాడు చిన్నదో పెద్దదో తప్పు చేశారట.. అందుకే అందరూ రాళ్లు అక్కడ పడేసి వెళ్లిపోయారట ఈ ఎపిసోడ్ కూడా ట్రంప్ కు చెప్పాలి .. ఎందుకంటే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టిన నాటినుంచి పూటపూటకూ కొత్త చట్టాలు.. నిబంధనలు తీసుకొస్తూ.. అమెరికాలో నివసిస్తున్న వలసజీవులకు నిద్రలేకుండా చేస్తున్నారు. గ్రీన్ కార్డు ఉన్నంతమాత్రాన అమెరికా పౌరులు అయిపోలేరు అంటూ టీజర్ రిలీజ్ చేసిన ట్రంప్ ఇప్పుడు ఇంకో టీజర్ సిద్ధం చేసారు. వలసదారులపాలిట సింహస్వప్నంలాంటి లేకెన్ రిలే చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేస్తామని.. ఇక అమెరికాలో చిన్నపాటి నేరాలను సైతం తీవ్రంగా పరిగణించి అమెరికా నుంచి స్వదేశానికి పంపేస్తారన్నమాట.

### చిన్న నేరానికి కూడా వెలివేస్తారా?

అమెరికాలో 2022లో లేకెన్ రిలే అనే అమెరికా అమ్మాయిని వెనిజులా నుంచి వచ్చిన ఒక వలసదారుడు హత్య చేసాడు. వాస్తవానికి ఆ హత్య చేసిన అంటొనియా ఇబ్రా అనేవ్యక్తి మీద గతంలో కూడా కేసు నమోదైంది. కానీ అరెస్ట్ చేయలేదు. అప్పుడే వాణ్ని జైల్లో పడేసి ఉంటె ఈ లేకెన్ రిలే హత్యకు గురయ్యేది కాదు కదా.. వలసదారులు విచ్చలవిడిగా తిరుగుతూ ఉండడం వాళ్ళ స్థానిక అమెరికన్లకు భద్రతా లేకుండా పోతోంది. ఇమ్మిగ్రేషన్ చట్టాల్లోని లొసుగులు.. కొన్నికొన్ని మినహాయింపులు ఇలా వలసదారులకు వరంగా మారుతున్నాయి అనే వాదన మొదలైంది. దీంతో ఆమె పేరిట ఒక చట్టాన్ని తీసుకురాగా దానికి ట్రంప్ మద్దతుపలుకుతూ వస్తున్నారు. ఇప్పుడు ఈ చట్టం కింద ఎవరైనా విదేశీయుడు అమెరికాలో బుద్ధిగా ఉండకుండా విచ్చలవిడిగా ఉంటె వెంటనే అరెస్ట్ చేస్తారు.. అంతేకాకుండా వాళ్ళను వెనువెంటనే వారి స్వదేశానికి తరిమేస్తారన్నమాట. ఇది అమెరికా వెళ్లి చదువుకుంటున్న.. ఉద్యోగం చేస్తున్న లక్షలాదిమంది భారతీయులతోబాటు పలు విదేశీయులకూ ప్రమాదంగా మారుతోంది. చిన్న చిన్న తప్పులు చేసి అరెస్ట్ అయినంతమాత్రాన అమెరికాలో చదువుకుంటున్న.. జాబ్ చేస్తున్నవాళ్లను వెనువెంటనే వారి స్వదేశానికి పంపేయడం ఏమిటన్న వాదన మొదలైంది. యువత.. విద్యార్థులు తెలిసో.. తెలియకో.. ఏదో చిన్న చిన్న నేరాలు చేసినంతమాత్రాన మొత్తం దేశబహిష్కరణ చేసేసి వారి ఆశలను చిదిమేస్తారా.. అవసరం ఐతే కేసు పెట్టి.. విచారించి శిక్ష వేయాలి కానీ ఇలా ఏకంగా వారి భవిష్యత్తును నాశనం చేస్తారా అనే అభిప్రాయాలు వినవస్తున్నాయి.

# ట్రంప్ పాలసీ.. భారతీయ అమెరికన్లకు మేలు కూడా!



అగ్రరాజ్యం అధ్యక్షుడి(47)గా రెండోసారి బాధ్యతలు చేపట్టిన తొలి రోజే ట్రంప్ భారీగా అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. అందులో ప్రధానమైన ఉత్తర్వులు జన్మతః వచ్చే అమెరికా పౌరసత్వం రద్దు, ఇమ్మిగ్రేషన్ డిటెన్షన్ బిల్లు. వాటిలో ఇమ్మిగ్రేషన్ డిటెన్షన్ బిల్లు అమెరికా కాంగ్రెస్‌లో ఆమోదం పొందింది. దీంతో అక్రమ వలసదారులపై చర్యలకు లైన్ క్లియర్ అయినట్లయ్యింది. అయితే జన్మతః వచ్చే అమెరికా పౌరసత్వం రద్దు కార్యానిర్వాహక ఉత్తర్వు అమల్లోకి రాకమునుపే అమెరికా కోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది. ప్రస్తుతానికి సమస్య లేకపోయినా.. ట్రంప్ మాత్రం ఈ ఉత్తర్వు ఎలాగైనా అమలు చేయాలనే పంతంతో ఉన్నారు. మరి అలాంటప్పుడు అక్కడే ఉన్న మన భారతీయ అమెరికన్లకు, చదువుకుంటున్న విద్యార్థులకు ఇక? తిప్పలు తప్పవా అంటే.. తల్లిదండ్రులు అమెరికా పౌరులు కాకపోయినా ఇక్కడ పుట్టిన వారి బిడ్డలకు జన్మతః పౌరసత్వం లభించే వెసులుబాటు గత శతాబ్ద కాలంగా అమలవుతోంది. ఇది వందేళ్ల క్రితమే 14వ రాజ్యాంగ సవరణ చేశారు. 1868లో ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. ప్రస్తుతం ఈ చట్టాన్నే రద్దు చేయాలని ట్రంప్ ఆదేశించారు. జన్మతః పౌరసత్వం లభించే అవకాశం ఉండొద్దని తేల్చిచెప్పారు. అయితే ట్రంప్ సహా మరే ఇతర యూఎస్ అధ్యక్షుడు ఈ రాజ్యాంగ హక్కును రద్దు చేయడం అనేది అంత సులభం కాదు. ముందు అమలు చేయనున్న ఈ



బిల్లుకి అమోదం లభించాలంటే హౌస్(దిగువ సభ), సెనెట్(ఎగువ సభ) రెండింటిలోనూ మూడింట రెండో వంతు ఓట్లు అవసరం. ఆ తర్వాత మూడు వంతుల అమెరికా రాష్ట్రాలు అమోదం కావాల్సి ఉంటుంది. కాబట్టి ఇది అమలు అవ్వడం అనేది అంత సులభం కాదనేది విశ్లేషకులు అభిప్రాయం. నాన్ ఇమ్మిగ్రేషన్ వీసాల విషయంలో మాత్రం కఠినంగా నిబంధనలు అమలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ ప్రభావంతో.. ఎఫ్1 (స్టూడెంట్ వీసాలు), హెచ్1 (వర్క్ వీసాలు), ఎల్1 (ఇంట్రా-కంపెనీ బదిలీలు), బి1/బి2 (టూరిస్ట్/బిజినెస్ వీసాలు)పై తీవ్ర ప్రభావం చూపుతుంది. అయితే అధికారులు మాత్రం పాలసీ మార్పులు ఏవైనా అమల్లోకి తెచ్చే ముందు.. రెండువైపులా అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని చెబుతోంది. ఇక.. టైర్ 1, టైర్-2లకు చెందిన ప్రముఖ విద్యా సంస్థల నుంచి బయటకు వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఆందోళన అక్కర్లేదని అధికారులు చెబుతున్నారు. అయితే.. విశ్వవిద్యాలయానికి, చేసే కోర్సులతో సంబంధం లేని ఉద్యోగాలు చేయకపోవడమే మంచిదని ఎఫ్1 వీసాదారులకు నిపుణులు సూచిస్తున్నారు. అలాగే ఎఫ్1 నిబంధనలకు లోబడిన పనులే చేసుకోవాలని, ఆ పరిధి దాటి పనులు చేసే విషయంలో జాగ్రత్త వహించాలని హెచ్చరిస్తున్నారు. ఇక.. హెచ్1, ఎల్1 వీసాల విషయంలో కొన్ని చిన్న చిన్న కన్సల్టింగ్ కంపెనీలు దుర్వినియోగానికి పాల్పడుతున్నాయి. దీంతో ఆ పాలసీలకు సమీక్షలు జరిగే అవకాశం లేకపోలేదు. మొత్తంగా చూసుకుంటే.. ఉద్యోగార్థం నిజాయితీగా ప్రయత్నాలు చేసేవాళ్లకు మార్పులన్నీ ప్రయోజనకారిగానే కనిపిస్తున్నాయి. అదే సమయంలో వీసాల విశ్వసనీయతను బలోపేతం చేసే ప్రయత్నంగానూ నిపుణులు అభిప్రాయపడున్నారు. చివరిగా.. మెరిట్ ఆధారిత గ్రీన్ కార్డ్ వ్యవస్థ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఒకవేళ ఇది గనుక అమలైతే.. కొత్త దరఖాస్తులుదారులు 10-15 ఏళ్లు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా పోతుంది. ప్రత్యేకించి ఇది భారతీయ కమ్యూనిటీకి మేలు చేసేదిగానే ఉంటుంది కూడా.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com